# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 20 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 47/ పేజీలు : 8 / వెల : రూ.5/-




జిల్లా కలెక్టర్ చొరవతో తెంచుకున్న బానిస సంకెళ్లు..

# వైకాపాకు మరో ఝలక్

## ఎమ్మెల్సీ పదవికి మర్రి రాజశేఖర్ రాజీనామా

### పార్టీ నేతలు సముదాయించినా ససేమిరా

కార్యకర్తలతో మాట్లాడాక వైకాపాకూ గుడ్‌బై చెబుతానని సంకేతాలు

ఆయన్ను నమ్మించి, మోసం చేసిన వైకాపా అధిష్ఠానం



శాసనమండలిలో వైకాపాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మర్రి రాజశేఖర్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. మరో నాలుగేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ ఆయన రాజీనామాకు సిద్ధపడ్డారు.

..2వ పేజీలో

**అమరావతి:** శాసనమండలిలో వైకాపాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మర్రి రాజశేఖర్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. మరో నాలుగేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ ఆయన రాజీనామాకు సిద్ధపడ్డారు. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా పత్రాన్ని బుధవారం ఆయన మండలి ఛైర్మన్ మోషేను రాజుకు అందజేశారు. 'ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నారు? ఆలోచించే తీసుకున్నారా' అని ఛైర్మన్ ఆయనతో మాట్లాడే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అంతకు ముందు వైకాపా సీనియర్ నేత, శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కూడా రాజశేఖర్‌తో మాట్లాడారు. తొందరపడవద్దని, రాజీనామాపై పునరాలోచించాలని సూచించారు. వైకాపాకు చెందిన మరికొందరు ఎమ్మెల్సీలు కూడా మర్రి రాజశేఖర్‌తో మాట్లాడే ప్రయత్నం చేశారు. అన్నీ ఆలోచించాకే తాను ఈ నిర్ణయానికి

# ప్రగతి బాట.. సంక్షేమ పూదోట..

ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, అప్పులు, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని రూపొందించిన వార్షిక పద్దులో రైతులు, యువత, పేదలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమానికి భారీగా నిధులను కేటాయించింది.

## యువత సహా అన్ని వర్గాల మేలే లక్ష్యంగా కేటాయింపులు

## 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3.04 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్

- సంక్షేమానికి రికార్డు స్థాయిలో రూ.1.04 లక్షల కోట్లు
- గ్యారంటీ హామీలకు రూ.56 వేల కోట్లు...
- అభివృద్ధి పనులకు రూ.36,504 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, విద్యుత్ రాయితీలకు నిధుల పెంపు
- కొత్తగా రాజీవ్ యువ వికాసం, ఇందిరా గిరి జలవికాసం,
- సోలార్ గ్రామం, నగరాభివృద్ధి పథకాలు

2లో



**హైదరాబాద్ :** ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, అప్పులు, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని రూపొందించిన వార్షిక పద్దులో రైతులు, యువత, పేదలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమానికి భారీగా నిధులను కేటాయించింది. సాగుకు వెన్నుదన్నుగా నిలిచే ప్రయత్నం చేసింది. సుదీర్ఘకాలం పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాధాన్యతలు నిర్ణంయించి... వాటికి నిధులు కేటాయించింది. పేదలకు గూడు కల్పించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామనే భరోసానిస్తూ రికార్డు స్థాయిలో కేటాయింపులు చేసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి పూర్తి 12 నెలల ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టింది. గతేడాది ఫిబ్రవరిలో ఓటాన్ ఎకౌంట్, తర్వాత జులైలో మిగిలిన తొమ్మిది నెలలకు సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

**మొత్తం వార్షిక పద్దులో 34.21% సంక్షేమ పథకాలకే...** ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం ఆదాయం రూ.3.04 లక్షల కోట్లలో అత్యధికంగా 34.21% అంటే రూ. 1,04,329 కోట్లను సంక్షేమ పథకాలకే కేటాయించింది. వీటిలోనూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీ హామీల అమలుకు సంబంధించిన తొమ్మిది పథకాలకు ఏకంగా రూ.56,084 కోట్లు దక్కాయి. ప్రస్తుత ఏడాదికి ఇవే గ్యారంటీ



## రాజధానిలో రూ.లక్ష కోట్ల పనులు,

# పెట్టుబడులు

## ప్రధానికి వివరించనున్న రాష్ట్ర ప్రభుత్వం

### సచివాలయం వెనుక రాజధాని పనుల ప్రారంభోత్సవ సభ

**అమరావతి:** రాజధాని నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వేగంగా సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రధాని మోదీ చేతుల మీదుగా పనులను ప్రారంభించనున్నారు. రాజధానిలో రూ.52 వేల కోట్లతో చేపడుతున్న పనులు, రూ.48 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనల గురించి ఈ సందర్భంగా ప్రధానికి వివరించనున్నారు. రాజధాని పనులకు తొమ్మిదేళ్ల కిందటే ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన జరిగినందున.. ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని నవ నగరాల పనుల ప్రారంభోత్సవ సభగా నిర్వహించనున్నట్టు సమాచారం. కార్యక్రమం నిర్వహణకు సచివాలయం వెనుక ఎన్-9 రహదారి పక్కనే 250 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. ప్రధానితోపాటు ఇతర ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉండటంతో రవాణాకు అనుకూలంగా ఉండేలా ఈ స్థలాన్ని ఎంపికచేశారు. వాస్తుపరంగానూ అనుకూలమని నిర్ణయించారు. రాజధాని పనుల ప్రారంభోత్సవ సభ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం శాసనసభ భవనంలోని తన ఛాంబర్‌లో పురపాలక మంత్రి పి.నారాయణ, సీఆర్డీఏ

..2వ పేజీలో



దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌తో భేటీ అయ్యారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బిల్‌గేట్స్‌తో చంద్రబాబు చర్చించారు. 40 నిమిషాల పాటు వీళ్లిద్దరి మధ్య భేటీ జరిగింది. ఈ భేటీలో పలు ఒప్పందాలు కూడా జరిగినట్లు సమాచారం. ప్రముఖ వ్యాపార దిగ్గజం, బిలియనీర్ బిల్‌గేట్స్‌తో కలిసిన విషయాన్ని ఎక్స్ వేదికగా చంద్రబాబు పోస్ట్ చేశారు.



# ఢిల్లీలో బిల్‌గేట్స్‌తో...

దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌తో భేటీ అయ్యారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బిల్‌గేట్స్‌తో చంద్రబాబు చర్చించారు.

# ఏపీ సీఎం చంద్రబాబు భేటీ..!

## ఇద్దరి మధ్య కుదిరిన పలు కీలక ఒప్పందాలు..!

- ఢిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం
- చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో
- గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం
- స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి
- రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది
- ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు
- ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు
- 1995 నుంచి బిల్‌గేట్స్‌తో మంచి సంబంధాలున్నాయి
- ఏపీకి రావాల్సిందిగా బిల్‌గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు



2లో

# ఢిల్లీలో బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ..

- ఇద్దరి మధ్య కుదిరిన పలు కీలక ఒప్పందాలు..!
- ఢిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం
- చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో
- గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం
- స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది
- ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు
- ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు
- 1995 నుంచి బిల్‌గేట్స్‌తో మంచి సంబంధాలున్నాయి
- ఏపీకి రావాల్సిందిగా బిల్‌గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు



**ఢిల్లీ:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఢిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాజధానిలో రూ.లక్ష కోట్ల పనులు, పెట్టుబడులు

(మొదటిపేజి తరువాయి) అధికారులతో సమీక్షించారు. సభ నిర్వహణకు ఏ ప్రాంతం అనుకూలం? ఎన్ని పనులకు ప్రధానితో శంకుస్థాపన చేయించగలమన్న అంశంపై చర్చించారు. రాజధానిలో ఏ ప్రాంతాలు సభ నిర్వహణకు అనుకూలమో ముఖ్యమంత్రికి సీఆర్డీఏ అధికారులు వివరించారు. మొత్తం ఆరు ప్రాంతాలను పరిశీలించినట్టు తెలిపారు. సచివాలయం వెనుక పక్కనున్న ప్రదేశం అన్ని విధాలా అనుకూలమని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చారు. రాజధాని పనుల పునఃప్రారంభోత్సవాన్ని ఏ రోజు నిర్వహించాలి? ముహూర్తం తదితర అంశాలపై సీఎం చర్చించారు. సీఎంతో సమావేశం అనంతరం సచివాలయం వెనుక పక్క స్థలాన్ని సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు పరిశీలించారు. గతంలో ఉద్ధండరాయునిపాలెం వద్ద నిర్మించిన హెలిప్యాడ్లు, సచివాలయం ఎదుట ఉన్న హెలిప్యాడ్లను సభకు వచ్చే ప్రముఖుల కోసం వినియోగించాలని నిర్ణయించారు.

## బాలికల లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు




**కర్నూలు, మార్చి 19సూర్య న్యూస్ :** న్యాయ సేవా అధికార సంస్థ వారు నందనపల్లి మిలటరి కాలనీ నందు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ లో పోక్సో యాక్ట్ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా శ్రీ



బి. లీలా వెంకట శేషాద్రి, కార్యదర్శి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కర్నూలు గారు హాజరయ్యారు. జడ్జి గారు మాట్లాడుతు అక్కడి పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడకుండాఈ పోక్సో యాక్ట్ ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ పోక్సో కేసుల ను త్వరిత గతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. ఈ సదస్సు లో న్యాయ వాది శివరాం, ఇంచార్జి హెడ్ మాస్టర్ షఫీ ఉల్లా, సీనియర్ సహాయకులు తిమ్మప్ప, రాఘవయ్య ,రామ సుబ్బారెడ్డి, జోసఫ్ లక్ష్మయ్య, శశికళ, సత్యవాణి సుచరిత , తాలూకా పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బివి నాయక్ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## క్యాబినెట్ హోదాతో నియామకం

**రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారులుగా సోమనాథ్, సతీష్‌రెడ్డి, సుచిత్ర ఎల్ల, కేపీసీ గాంధీ**

**అమరావతి:** వివిధ రంగాల్లో నిష్ణాతులైన నలుగురు ప్రముఖులను రాష్ట్ర ప్రభుత్వం గౌరవ సలహాదారులుగా నియమించింది. స్పేస్ టెక్నాలజీకి ఇస్రో మాజీ ఛైర్మన్ శ్రీధర ఫణిక్కర్ సోమనాథ్, ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌కి కేంద్ర రక్షణశాఖ సలహాదారు సతీష్‌రెడ్డి, చేనేత, హస్తకళల అభివృద్ధికి ప్రముఖ పారిశ్రామికవేత్త, భారత్ బయోటెక్ సంస్థ ఎండీ సుచిత్ర ఎల్ల, ఫోరెన్సిక్ సైన్స్ రంగానికి ప్రముఖ ఫోరెన్సిక్ శాస్త్రవేత్త కేపీసీ గాంధీలను కేబినెట్ హోదాతో గౌరవ సలహాదారులుగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు రెండేళ్లపాటు ఆ పదవుల్లో ఉంటారు.

**సుచిత్ర ఎల్ల: చేనేత, హస్తకళల రంగం అభివృద్ధికి చేయూత...** సుచిత్ర ఎల్ల భారత్ బయోటెక్ సంస్థ సహ వ్యవస్థాపకురాలు. భారత్ బయోటెక్‌తోపాటు, ఎల్ల ఫౌండేషన్‌కు ఎండీగా వ్యవహరిస్తున్నారు. కొవిడ్ మహమ్మారికి వ్యాక్సిన్‌ను అందించడంతో పాటు, బయోటెక్నాలజీ రంగంలో చేసిన విశేష కృషికిగాను 2022లో భర్త డాక్టర్ కృష్ణ ఎల్లతో సంయుక్తంగా పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రస్తుతం ఆమె తితిదే ధర్మకర్తల మండలి సభ్యురాలిగానూ సేవలందిస్తున్నారు. పారిశ్రామిక, సామాజిక సేవా రంగాల్లో ఆమె చేస్తున్న సేవలకు గుర్తింపుగా సౌండ్ ఇండియా బిజినెస్ అచీవర్స్ అవార్డ్, సార్క్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డ్ వంటి అనేక పురస్కారాలు వరించాయి.

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నిర్వర్తించాల్సిన విధులు...** చేనేత, హస్తకళల రంగాల సుస్థిరత, బలోపేతం, అభివృద్ధికి అవసరమైన సలహాలు ఇవ్వడం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అమలు చేస్తున్న ఉత్తమ విధానాల్ని సూచించడం మార్కెట్ అవకాశాలను పెంచడం.. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా కళాకారులు, సహకార సంస్థలు, ఎంఎస్ఎంఈలకు మద్దతివ్వ డం మహిళా కళాకారులు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అవసరమైన కార్యక్రమాలను రూపొం దించడంలో సూచనలు ఇవ్వడం డిజిటల్ మార్కెటింగ్ వ్యూహాలతోపాటు సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ మార్కెట్ వేదికలను ఉపయోగించుకునేందుకు అవసరమైన మద్దతివ్వడం ప్రత్యేక కళలకు భౌగోళిక గుర్తింపు(జీఐ), మేధోసంపత్తి హక్కులు పొందేందుకు సహకారం అందించడం

**రక్షణ రంగ శాస్త్రవేత్త సతీష్‌రెడ్డికి కీలక బాధ్యతలు...** జి.సతీష్‌రెడ్డి ప్రముఖ రక్షణ రంగ శాస్త్రవేత్త. సిస్టమ్స్ మేనేజర్. గతంలో రక్షణమంత్రికి శాస్త్ర సలహాదారుగా పనిచేశారు. డీఆర్‌డీఓ ఛైర్మన్‌గా, డీడీఆర్‌డీ కార్యదర్శిగా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్‌గా అత్యంత కీలక పదవులు నిర్వహించారు. మిషన్‌శక్తి, లాంగ్‌రేంజ్ గైడెడ్ బాంబ్, క్షిపణి సాయంతో టార్పెడో విడుదల వ్యవస్థల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. లండన్‌లోని రాయల్ ఏరోనాటికల్ సొసైటీ సభ్యత్వంతోపాటు అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటిక్స్, ఆస్ట్రోనాటిక్స్ మిస్సైల్ సిస్టమ్స్ అవార్డు, ఏరోనాటికల్ ప్రైజ్, నేషనల్ సిస్టమ్స్ గోల్డ్‌మెడల్, నేషనల్ డిజైన్ అవార్డ్, హోమీబాబా గోల్డ్‌మెడల్ సహా మరెన్నో పురస్కారాలు అందుకున్నారు. ప్రస్తుతం రక్షణశాఖ సలహాదారుగా ఉన్నారు.

**ప్రభుత్వ సలహాదారుగా నిర్వర్తించాల్సిన బాధ్యతలు..** ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశోధన, తయారీ రంగంలో ప్రపంచస్థాయి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేయడానికి మార్గదర్శకత్వం వహించడం అభివృద్ధి చెందుతున్న రక్షణ, సాంకేతికతలకు అనుగుణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు మద్దతివ్వడం డీప్‌టెక్, ఏఐ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర డిజిటల్ సాంకేతికతలను రక్షణ రంగ ఉత్పత్తుల్లో వినియోగించుకునేందుకు వీలుగా సలహాలు, రక్షణ రంగ తయారీదారులకు సులభతర వ్యాపార నిర్వహణకు అవసరమైన చర్యలను సూచించడం పారిశ్రామికవేత్తలు, పరిశోధనా సంస్థలు, ప్రభుత్వ రంగంలోని రక్షణ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్టులు ఏర్పాటు చేయించడం. ప్రపంచస్థాయి రక్షణ సంస్థలు, ఎంఎస్ఎంఈలతో కలిసి భాగస్వామ్య వేదికల ఏర్పాటుపై సలహాలు, సూచనలు ఇవ్వడం.

**ఫోరెన్సిక్ నిపుణుడు కేపీసీ గాంధీ ...** డాక్టర్ కేపీసీ గాంధీ ప్రముఖ ఫోరెన్సిక్ సైన్స్ శాస్త్రవేత్త. గతంలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, జమ్ము కశ్మీర్ రాష్ట్రాల ఫోరెన్సిక్ సలహాదారుగా బాధ్యతలు నిర్వర్తించారు. 1970లో ఇంటెలిజెన్స్ బ్యూరోలో చేరారు. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (సీఎఫ్ఎస్ఎల్)లో పనిచేసి ఫోరెన్సిక్ దర్యాప్తులో నైపుణ్యం సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాల డైరెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసి అక్కడే పదవీ విరమణ చేశారు. ఫోరెన్సిక్ సైన్స్‌కు సంబంధించి సొంతంగా ట్రూత్ ల్యాబ్స్‌ను స్థాపించారు. ప్రస్తుతం దానికి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు

**సలహాదారుగా నిర్వర్తించాల్సిన బాధ్యతలు...** ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో ప్రపంచంలో అమల్లో ఉన్న అత్యుత్తమ ఆచరణలకు అనుగుణంగా రాష్ట్రంలో ఫోరెన్సిక్ మౌలిక వసతులు, మానవ వనరులను మెరుగుపరిచేందుకు, నిధులు ఎలా రాబట్టాలనేదానిపై సలహాలివ్వడం నేరగాళ్ల ప్రొఫైలింగ్, అనుమానితుల గుర్తింపునకు వీలుగా ఫోరెన్సిక్ డేటా ఇంటిగ్రేషన్‌కు సహకారం అంతర్జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ పరిశోధన సంస్థల సహకారంతో ఆ టెక్నాలజీ మనకు లభించేలా చూడటం ఫోరెన్సిక్ ప్రయోగశాల స్థాపన, వాటి ఆధునికీకరణపై దిశా నిర్దేశం ఫోరెన్సిక్ సైన్స్ విద్య కోర్సులు మరిన్ని అందించేలా విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో కలిసి పనిచేయడం

**సోమనాథ్ ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్‌కు కీలక బాధ్యతలు...** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్పేస్ టెక్నాలజీ (అంతరిక్ష సాంకేతికత) రంగ గౌరవ సలహాదారుగా నియమితులైన శ్రీధర్ ఫణిక్కర్ సోమనాథ్‌కు ఈ రంగంలో 40 ఏళ్ల విశేష అనుభవముంది. 2022 జనవరి నుంచి 2025 జనవరి వరకు ఇస్రో ఛైర్మన్‌గా పనిచేశారు. అంతకు ముందు డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్‌కు కార్యదర్శిగా పనిచేశారు. స్పేస్ కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్‌లో ప్రొఫెసర్‌గా ఉన్నారు.

# వైకాపాకు మరో ఝలక్

(మొదటిపేజి తరువాయి) వచ్చానని ఆయన సున్నితంగా తిరస్కరించారు. 'ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. చిలకలూరిపేటకు వెళ్లి మా కార్యకర్తలతో మాట్లాడాక వైకాపాకు రాజీనామాపైనా నిర్ణయాన్ని ప్రకటిస్తా. తర్వాత ఏం చేయాలనేదీ అక్కడే నిర్ణయిస్తా' అని రాజశేఖర్ విలేకర్లతో చెప్పారు.

**మంత్రిని చేస్తామంటూ మోసం...** చిలకలూరిపేట ఎమ్మెల్యేగా 2004లో గెలిచిన మర్రి రాజశేఖర్.. వైకాపా ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉన్నారు. అయితే తొలి నుంచీ అక్కడ ఇబ్బంది పడుతూనే ఉన్నారు. చిలకలూరిపేట టికెట్ ఆశించిన ఆయనకు 2019 ఎన్నికల్లో చివరి నిమిషంలో జగన్ మొండిచెయ్యి చూపించారు. అప్పుడే పార్టీలో చేరిన విడదల రజినికి టికెట్ ఇచ్చి, రాజశేఖర్‌ను పక్కనపెట్టారు. అధికారంలోకి వస్తే రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ పదవినిచ్చి మంత్రివర్గంలోకి తీసుకుంటానంటూ చిలకలూరిపేట ఎన్నికల సభలో జగన్ ప్రకటించారు. 2019 ఎన్నికల్లో గెలిచి వైకాపా అధికారంలోకి వచ్చినా రాజశేఖర్‌కు ఎలాంటి అవకాశాలూ కల్పించలేదు. ఎమ్మెల్యేగా, మంత్రిగా విడదల రజిని పెత్తనంతో నియోజకవర్గంలో రాజశేఖర్ తీవ్ర అవమానాలకు గురయ్యారు. రజిని వర్గీయులు ఆయన్ను ఎక్కడికక్కడ అడ్డుకుంటూ ఇబ్బంది పెట్టారు. అప్పట్లో వ్యవహారం పోలీస్‌స్టేషన్ల వరకూ వెళ్లింది. చివరికి నాలుగేళ్ల తర్వాత ఆయనకు ఎమ్మెల్సీ పదవినిచ్చిన వైకాపా 2024 ఎన్నికల్లో చిలకలూరిపేట టికెట్‌పై హామీనిచ్చింది. రజినిని చిలకలూరిపేట నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి మార్చారు. ఇక పేట టికెట్ తనదే అనుకున్న రాజశేఖర్‌కు చివరి నిమిషంలో పార్టీ అధిష్ఠానం మళ్లీ మొండిచేయి చూపింది. గుంటూరు నగర మేయర్‌గా ఉన్న కావటి మనోహర్‌నాయుడును తీసుకొచ్చి చిలకలూరిపేటలో పోటీ చేయించింది. 2019లో మంత్రి పదవినిస్తామని మోసగించినా ఎప్పుడూ ప్రశ్నించని రాజశేఖర్ 2024 ఎన్నికల సమయంలోనూ అదే ఓపికతో వ్యవహరించారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభంజనంలో చిలకలూరిపేటలోనూ వైకాపా ఘోరపరాజయం పాలైంది. మనోహర్‌నాయుడు నియోజకవర్గాన్ని వదిలి వెళ్లిపోవడంతో ఆ బాధ్యతను రాజశేఖర్‌పైనే మోపారు. తర్వాత రజినిని మళ్లీ చిలకలూరిపేట నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తగా తీసుకువచ్చారు. దీంతో అవమానం తట్టుకోలేక అప్పటి నుంచి మర్రి రాజశేఖర్ పార్టీకి కొంతదూరంగా ఉంటున్నారు.

**మా రాజీనామాలు ఆమోదించండి: ముగ్గురు వైకాపా ఎమ్మెల్సీల పట్టు ..** మరోవైపు ఇప్పటికే రాజీనామా చేసిన వైకాపా ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి తమ రాజీనామాలను ఆమోదించాలంటూ బుధవారం ఆందోళనకు దిగారు. మండలి ఛైర్మన్ మోషేనురాజును ఆయన కార్యాలయంలో కలిసి తమ రాజీనామా సంగతి తేల్చాలని కోరారు. తమ రాజీనామాలను ఆమోదించాలంటూ వారు ముగ్గురూ మండలిలోనూ నినాదాలు చేశారు. వీరు రాజీనామా చేసి సుమారు ఆరేడు నెలలైంది. వారితోపాటే రాజీనామా చేసిన పోతుల సునీత.. ఆ తర్వాత మండలికి కూడా రావడం లేదు.

**మరో 8 మంది సిద్ధం?...** బుధవారం మర్రి రాజశేఖర్ రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్‌కు సమర్పిస్తున్న సమయంలో పలువురు వైకాపా ఎమ్మెల్సీలు అక్కడే లాబీల్లో అటూ ఇటూ తిరుగాడారు. 'తర్వాత ఎవరు?' అంటూ వారిలో వారు చర్చించుకోవడం కనిపించింది. గతేడాది నలుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేసినా అవి ఇంకా ఆమోదం పొందలేదు. అందువల్లే రాజీనామాకు సిద్ధపడి కూడా ఇప్పటి వరకూ వేచి చూసిన కొందరు ఎమ్మెల్సీలు ఇప్పుడు మర్రి రాజశేఖర్ రాజీనామాతో తామూ దానికి సిద్ధమేనంటూ కూటమికి సంకేతాలు పంపారని తెలిసింది. ఇలాంటి ఎమ్మెల్సీలు సుమారు 8 మంది వరకూ ఉన్నారనే చర్చ జరుగుతోంది.

## ప్రగతి బాట.. సంక్షేమ పూదోట..

(మొదటిపేజి తరువాయి) హామీలకు రూ.47,167 కోట్లు కేటాయించగా వచ్చే ఏడాదికి మరో రూ.8,917 కోట్లు పెంచడం గమనార్హం. ఇక అభివృద్ధి ఫథకాలకు... ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనకు మూలధన వ్యయం కింద రూ.36,504 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ఆదాయం మొత్తం రూ.3,04,466.55 కోట్లు ఉంటుందని, అయితే, రూ.498.45 కోట్లు అధికంగా వ్యయం ఉంటుందని ప్రభుత్వం వివరించింది. రాష్ట్ర ఆర్థిక ద్రవ్యలోటు రూ.54,009.74 కోట్లు ఉంటుందని అంచనా వేసింది. అంటే అంచనా వేసిన వ్యయంకన్నా ఆదాయం రూ.54,009.74 కోట్లు తక్కువగా వస్తుంది. ఈ ఆర్థిక ద్రవ్యలోటును పూడ్చుకునేందుకు దాదాపు రూ.69,639 కోట్లను కొత్తగా



రుణాలుగా సేకరించనుంది. వీటిని కలిపినా నికరలోటు రూ.498.45 కోట్లు ఉంటుందని వివరించింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంటు సరఫరా తదితర ప్రధాన పథకాలకు నిధులను పెంచింది. గతంలో రైతుభరోసాకు రూ.15 వేల కోట్లు ఇవ్వగా వచ్చే ఏడాది రూ.18 వేల కోట్లకు పెంచుతున్నట్లు తెలిపింది. ఇందిరమ్మ ఇళ్లకు రూ.12,571 కోట్లను కేటాయించింది. కొత్తగా రాజీవ్ యువ వికాసం, ఇందిరా గిరి జలవికాసం, సౌరవిద్యుత్ గ్రామం, నగరాభివృద్ధి పథకాలను వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించడానికి నిధులిచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు సాయం చేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6వేల కోట్లను కేటాయించింది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ పథకం కింద లబ్ధిదారులకు నిధుల మంజూరు పత్రాలను అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఎంపిక చేసిన గ్రామంలోని మొత్తం ఇళ్లకు, తాగునీటి బోర్లు, వీధిదీపాలతో సహా అన్నింటికీ సౌరవిద్యుత్‌ను అక్కడే ఉత్పత్తి చేసి వినియోగించేలా 'సౌర గ్రామం' పథకాన్ని అమలు చేయడానికి రూ.1,500 కోట్లు కేటాయించింది. ఇది కూడా రాష్ట్రంలో కొత్త పథకం అని ఇంధనశాఖ వర్గాలు తెలిపాయి. మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కొత్తగా 'నగరాభివృద్ధి' పథకాన్ని ప్రారంభించడానికి రూ.1000 కోట్లను బడ్జెట్‌లో తొలిసారి కేటాయించింది. సుదీర్ఘకాలం పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాథమ్యాలు నిర్ణయించి రూ.23,373 కోట్లను కేటాయించింది.

**నిధుల సమీకరణ ఇలా...** గతేడాది బడ్జెట్ రూ.2,91,059 కోట్లుగా తొలుత ప్రకటించినా చివరికి ఆదాయం తగ్గడంతో తాజాగా సవరించిన బడ్జెట్‌ను రూ.2,66,708.69 కోట్లుగా వెల్లడించింది. వచ్చే ఏడాది... ఇంతకన్నా మరో రూ.37,757.86 కోట్ల ఆదాయం పెరుగుతుందనే అంచనాతో మొత్తం బడ్జెట్‌ను రూ..3,04,466.55 కోట్లుగా చూపింది. ఇందులో పన్నుల ద్వారా రూ.1,45,419.58 కోట్లు, పన్నేతర ఆదాయం కింద రూ.31,618.77 కోట్లు, కేంద్రం నుంచి గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు, కేంద్రం పన్నుల్లో రాష్ట్రం వాటా కింద రూ.29,899.77 కోట్లు వస్తాయంది. ఇవన్నీ నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరే ఆదాయ పద్దులు. ఇవికాకుండా.... కొత్తగా సేకరించే రుణాలు రూ.69,639 కోట్లను కూడా ఆదాయంలో కలిపి మొత్తం రూ.3.04 లక్షల కోట్లకుపైగా బడ్జెట్‌ను చూపింది. ఇందులో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లపై రాష్ట్ర ప్రభుత్వం ధీమాగా ఉంది. గతంలో కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్) అమలుకు రాష్ట్ర వాటా కింద చెల్లించాల్సిన 40% నిధులను సరిగా ఇవ్వనందున కేంద్రం గ్రాంట్లు సరిగా రాలేదని, ఈ ఏడాది నుంచి ఈ సమస్యను పరిష్కరించినందున వచ్చే ఏడాది గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని ప్రభుత్వం ధీమాగా ఉంది. రాష్ట్రం వాటా నిధులు సీఎస్ఎస్‌కు ఎప్పటికప్పుడు విడుదల చేయడంతో గ్రాంట్లు పెరుగుతున్నట్లు తెలిపింది.

**పన్నుల ద్వారా రాబడి పెంపు...** పన్నుల వసూళ్ల ద్వారా ప్రస్తుత ఏడాదిలో రూ.1,29,406.75 కోట్లు రాగా వచ్చే ఏడాది అంతకన్నా మరో రూ.16,012.83 కోట్లు పెరిగి మొత్తం రూ.1,45,419.58 కోట్లు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. పన్నుల వసూళ్లలో లోపాలను సవరించడం ద్వారా ఆదాయం గణనీయంగా పెంచాలని సంబంధిత శాఖలను ఆదేశించింది. ఇసుక విక్రయాల విధానంలో ఉన్న లోపాలను సవరించడంతో నెల క్రితంతో పోలిస్తే ఇప్పుడు రోజుకు రూ.కోటిన్నర ఆదాయం పెరిగినట్లు ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. మద్యం అమ్మకాలపై వ్యాట్, ఎక్సైజ్ సుంకం వేర్వేరుగా వసూలు చేస్తున్నారు. ఎక్సైజ్ సుంకంగా ఈ ఏడాది రూ.20,298.89 కోట్లు వస్తాయని అంచనా వేస్తే ఏకంగా రూ.25,617.53 కోట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది రూ.27,623.36 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేసింది. పెట్రోలు, మద్యం అమ్మకాలపై వసూలు చేసే వ్యాట్ కూడా గణనీయంగా పెరుగుతుందని భావిస్తోంది. శాఖలన్నింటిలో పన్నుల వసూళ్లలో లోపాలను సవరించడంతోపాటు, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలతో మరో రూ.16,012.83 కోట్లు పన్నుల వసూళ్లు పెరుగుతాయని ప్రభుత్వం నమ్మకంగా ఉన్నట్లు సమాచారం.

**రాబడి పెరుగుదల అంచనా 4.65 శాతమే...** ప్రస్తుత ఏడాదిలో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి(జీఎస్‌డీపీ) వృద్ధి రేటు 10.1% నమోదైనా... వచ్చే ఏడాది బడ్జెట్‌లో ఆదాయం పెరుగుదల 4.65% వరకు ఉంటుందని అంచనా వేసింది. వాస్తవిక దృక్పథంతోనే బడ్జెట్ ఆదాయ, వ్యయ అంచనాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించినందునే ఈ మేరకు పరిమితమైనట్లు ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. గతంలో కనీసం 10% నుంచి 15% అధికంగా ఆదాయ వృద్ధిని చూపడం ఆనవాయితీగా వస్తోంది. అయితే జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాల నేపథ్యంలో వాస్తవిక దృక్పథంతో ఆదాయం పెంపును సవరించినట్లు సమాచారం. ఈ ఏడాది బడ్జెట్ ఆదాయం అంచనా రూ.2.90 లక్షల కోట్లు కాగా దానికన్నా మరో 4.65% అంటే రూ.13,551.84 కోట్లు పెరుగుతుందని ప్రభుత్వం కొత్త బడ్జెట్‌లో తెలిపింది. ఈ మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపుల్లో ప్రాధాన్యమిచ్చింది.

**భూముల అమ్మకాలు, మద్యం దుకాణాల వేలం...** బడ్జెట్‌లో చూపిన మరో కీలక పద్దు పన్నేతర ఆదాయం కింద చూపిన రూ.31,618.77 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యల ద్వారానే ఈ ఆదాయం వస్తుంది. ప్రధానంగా భూముల అమ్మకాలపై రూ.20 వేల కోట్లకు పైగా రావచ్చని అంచనా వేస్తోంది. మద్యం దుకాణాలను ప్రతి రెండేళ్లకోసారి వేలం వేస్తారు. ఈ వేలం ప్రక్రియను వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిర్వహించాల్సి ఉందని, వీటిద్వారా రూ.3 వేల కోట్ల నుంచి రూ.4 వేల కోట్ల వరకు రావచ్చని అంచనా. ఇక స్థలాలు, భవనాల క్రమబద్ధీకరణ ద్వారా మరికొంత కలిపితే.... పన్నేతర ఆదాయం మొత్తం రూ.31,618.77 కోట్లు రావచ్చని అంచనా. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి కట్టబెట్టిన అధికారాన్ని ఎవరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టబోం. అధికార పీఠాన్ని హోదాగా భావించకుండా, ప్రజల జీవన స్థితిగతులను పెంచే, మార్పు తెచ్చే బాధ్యతగానే భావిస్తున్నాం. పౌరులకు నిత్యం జవాబుదారీగా ఉంటున్నాం. విస్తృత ప్రజాప్రయోజనాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం. దశాబ్దకాలం వ్యవస్థల విధ్వంసం, ఆర్థిక అరాచకత్వంతో కూడిన పాలనతో ఛిద్రమైన తెలంగాణను, ఆర్థిక వ్యవస్థలను గాడిలో పెడుతూ, రాష్ట్ర తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలు, లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని మా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. తెలంగాణను ఔషధ, బయోటెక్నాలజీ, విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక శక్తి రంగాలలో ప్రపంచ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయాలనేది మా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో సేవా రంగం అత్యధిక కొత్త ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా కొనసాగుతోంది. సాఫ్ట్‌వేర్ రంగంలో హైదరాబాద్ అగ్రగామిగా నిలిచింది.

### గ్రామ పంచాయతీ ఆదాయం...
## పదకొండు లక్షల ముప్పై ఆరు వేలరూపాయలు

**చౌడేపల్లి మార్చి 19సూర్య న్యూస్:** చౌడేపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎస్. ఆర్. భరత్ వరుణ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆదాయ వనరులు



బహిరంగ వేలం నిర్వహించడం అయినది. ఈ వెలము నందు వారపు కూరగాయల సంత కె. గిరిబాబు అక్షరాల తొమ్మిది లక్షల యాభైమూడు వేల రూపాయలు, ప్రైవేట్ బస్ స్టాండ్ ను సి. శ్రీరాములు అక్షరాల ఒక లక్షా ఎనభై ఒక్కవెయ్యి రూపాయల,కొబ్బరి చెట్లు భాస్కర అక్షరాల రెండువేల ఏడువందలు రూపాయలు బహిరంగ వేలము నందు పాడుకున్నారు .దీని ద్వారా గ్రామ పంచాయతీ 2025-26 ఆర్థిక సంవత్సరం కు గాను పదకొండు లక్షల ముప్పై ఆరువేలా ఏడువందల రూపాయిలు ఆదాయం సమకూరినది .ఈ వేలము నిర్వహణలో మండల విస్తరణ అధికారి కృష్ణవేణి , పంచాయతీ కార్య దర్శి కె,మహేశ్వర్ పాల్గొన్నారు .

### అశోక్ లైలాండ్ ప్లాంటును ప్రారంభోత్సవానికి విచ్చేసిన
## ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

**గన్నవరం మార్చి 19 సూర్య న్యూస్.** నియోజవర్గం లో మల్లవల్లి గ్రామంలో అశోక్ లేలాండ్ ప్లాంట్ ను ప్రారంభోత్సవానికి చేసిన ఐటి శాఖ మంత్రి నారా లోకేష్.



ముందుగా హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దర్శించుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వామీలను ప్రజలకు మేలు చేసే ప్రభుత్వము ఎన్డీఏ ప్రభుత్వం అని ఐడి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. తొలి విడత లో 600 మందికి. మళ్లీ విడత లో 1200 మందికి ఉద్యోగాలు మల్లవల్లి పారిశ్రామిక వాడలోని 75 ఎకరాల్లో విస్తరించి అశోక్ లేలాండ్ ప్లాంట్ ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హనుమాన్ జంక్షన్ లోని లోకేష్ రాకతో నాలుగు వైపులా రోడ్లు పసుపు మాయం అయినాయి. ఈ కార్యక్రమానికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు. తెలుగుదేశం పార్టీ గ్రామ సర్పంచ్లు. కార్యకర్తలు జనసేన నాయకులు. అభిమానులు .కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావెంటి శ్రీనివాసరావు. పిరికిడు గ్రామ తెలుగుదేశం పార్టీ మహిళా బేతాళ ప్రమీల రాణి. మాజీ మాజీ జడ్పిటిసి వేగిరెడ్డి పాపారావు. మాజీ సర్పంచ్ కొత్తూరు ఆంజనేయులు. ఆరేపల్లి సుబ్బారావు. గండేపూడినితీష్. అన్నే చైతన్య, గిరిబాబు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దెయ్యాల రాజేశ్వరరావు.

## ముస్లిం కుటుంబాలకు కూరగాయల పంపిణీ

**హిందూపురం మార్చి 19 సూర్య న్యూస్** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం ముస్లిం కుటుంబాలకు కూరగాయలను పంపిణీ చేశారు. అదనపు జిల్లా జడ్జి



కంపల్లె శైలజ సొంత నిధులతో లోక్ అదాలత్ ఆధ్వర్యంలో కూరగాయలను పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు కఠోర ఉపవాసాల నేపథ్యంలో తమ వంతు సహకారంగా పేదలకు కూరగాయలు అందించడం పట్ల సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. 60 కుటుంబాలకు వివిధ రకాల కూరగాయలను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ న్యాయవాది సుదర్శన్, సీనియర్ న్యాయవాదులు కళావతి, సంతోషికుమారి, మురళి, లోక్ అదాలత్ సిబ్బంది శారద, శివ, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భూ అక్రమదారులపై చర్యలు తీసుకోవాలి
### మండల సిపియం పార్టీ నాయకులు డిమాండ్

**చిలమత్తూరు మర్చి 19 సూర్య న్యూస్ :** హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలక్రిష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు మండలం లో పలు సమస్యలు రూపంలో వినతి పత్రం అందించిన సిపియం నాయకులు చిలమత్తూరు మండల స్థాయి గ్రీవేన్స్ లో



భాగంగా మండల అభివృద్ధి కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సంధర్భంగా సిపియం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చిలమత్తూరు మండలం లో కోడూరు గ్రామా పంచాయతీ మొర్రం పల్లి దగ్గర చిత్రావతి నది పై వంతెన నిర్మించారు ప్రభుత్వ భూములను అక్రమించుకోని పారం పండ్లలను ఏర్పాటు చేసుకోన్నరు వెంటనే మూసి వేయాలని చిలమత్తూరు మండలం గత నాలుగు నెలల క్రితం రెవిన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలు వేంటనే పునః పరశీలన చేసి రైతులకు న్యాయం చేయాలని రైతుల దగ్గర నుంచి ఒక్కొక్క ఫైల్ కి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణ వస్తున్నాయి వేంటనే విచారణ చేయాలని, వేసవి కాలంలో మండలంలో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు మంజూరు చేసి, ఉపాధి కూలీలకు పని ముట్లు వేంటనే ఇవ్వలని,మండలం లోని కోడూరు గ్రామానికి వెంటనే రోడ్డు మరమత్తులు చేయాలని తక్షణమే మండలం లో పరిష్కారం చేయాలని సిపియం నాయకులు కోరారు..ఈ కార్యక్రమం లో సిపియం పార్టీ మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర,నరసింహ, రమేష్, ఆనంద్, సాధాశివరెడ్డి, ఆదినారాయణ, ఆనంద్ నాయక్, వెంకటేష్ నాయక్, ఆంజి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపు పైన దాడి చేసిన అధికారులు..!

**తాళ్ళపూడి మార్చి 19 సూర్య న్యూస్ :** మండలంలోని వేగేశ్వరపురం ర్యాంపు లో ఇసుక డ్రెడ్డింగ్ చేస్తున్న పడవను మరియు పడవ నుంచి ఇసుకను చేస్తున్న జేసీబీని అధికారులు



పట్టుకున్నారు ఈ సందర్భంగా మైనింగ్ ఏడి ఫణిభూషణ్ రెడ్డి మరియు తాళ్లపూడి తహశీల్దార్ సిబ్బందితో మంగళవారం నాడు ఆకస్మికంగా దాడి చేసి జేసీబీ మరియు ఇసుక డ్రెడ్డింగ్ పడవను స్వాధీనం చేసుకుని ఈ సందర్భముగా మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా రాతి సమయంలో ఇసుకను డ్రెడ్జింగ్ చేస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదు పై దాడి చేసినట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా..గద్దరాళ్ల మారెమ్మవ్వ దేవర

### లక్షలాది భక్తుల మధ్య మారెమ్మవ్వ దేవర...ప్రత్యేక ఆకర్షణగా పల్లెదొడ్డి బోనాలు

**దేవనకొండ మార్చి 19సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గద్దరాళ్ల గ్రామంలో కొలువు దీరిన మారెమ్మవ్వ దేవర బుధవారం లక్షలాదిమంది భక్తాదుల సమక్షంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దేవర నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని భక్తాదులే కాక ఇతర రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి బుధవారం తెల్లవారు జామున అమ్మవారికి





దున్నపోతును బలిగాసమర్పించారు. అనంతరం వచ్చిన భక్తాదులు తమ మొక్కుబడిగా పొట్టేళ్లతో పాటు పలు జంతువులను బలిచ్చారు. అమ్మవారికి పుట్టినిల్లు, ఇలవేల్పు అయిన పల్లెదొడ్డి ఆడపడుచులు ఉపవాస దీక్షతో ఉంటూ సాయంత్రం నాలుగు గంటల తరువాత వందలాది బోనాలతో గద్దరాళ్ల మారెమ్మవ్వను దర్శించుకుని నైవేద్యంగా సమర్పించారు. ఈబోనాలనుతిలకించేందుకు నలుమూలల నుండి వచ్చిన భక్తులు పోటెత్తారు. వల్లెదొడ్డి గ్రామ ఆడపడుచులు బోనాలతో తిరిగి తమ గ్రామానికి వెళ్లే సమయంలో తమ మొక్కుబడిగా పెంచుకున్న పొట్టేళ్లను బలి ఇచ్చి ఎవరు ముందుగా గ్రామంలోకి వెళితే వారికి మంచి జరుగుతుందని నమ్మకం. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తాదులకు దేవాదాయ శాఖ అధికారి అన్ని వసతులు ఏర్పాటు చేశారు. దేవర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ గా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కొవ్వూరులో రైళ్లు నిలపాలని వినతి పత్రాలు




**కొవ్వూరు మార్చి 19 సూర్య న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రైళ్లను నిలపాలని కోరుతూ రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు సోమవారం కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్, ఛైర్ పర్సన్ భావన రత్నకుమారిలకు వినతి పత్రం ఇచ్చారు కరోనాకు ముందు ఆగిన అన్ని రైళ్లను కొవ్వూరు రైల్వేస్టేషన్లో నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. రైలు ఆగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

### వే బ్రిడ్జి పనులను పరిశీలించిన
## జేసీ చిన్న రాముడు

**కొవ్వూరు మార్చి 19 సూర్య న్యూస్ :** ఇసుక రీచ్ పాయింట్స్ వద్ద ఏర్పాటు చేయనున్న వే బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు



స్పష్టం చేశారు మంగళవారం కొవ్వూరులో ఆర్డీవో రాణి సుస్మిత, తహశీల్దార్ దుర్గా ప్రసాద్ లతో కలిసి ఇసుక రీచ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఇసుక రీచ్ ల ద్వారా రవాణా చేస్తున్న ఇసుక అనుమతించిన పరిమితికి లోబడి లోడింగ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తో పాటు ఆర్డీవో,తహశీల్దార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## డీసీపీకి వైసీపీ నేతల వినతి పత్రం

**జగ్గయ్యపేట మార్చి19 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలులో శ్రీతిరుపతమ్మ తల్లి చిన్న తిరునాళ్ళ సందర్భంగా మంగళవారం తెల్లవారు ఝామున జరిగిన



ఘర్షణకు సంబంధించి పెనుగంచిప్రోలు వైసీపీ కార్యకర్తల అక్రమ అరెస్టు పై సరైన న్యాయం చేకూర్చాలని పోలీస్ డీసీపీ మహేష్ రాజ్ కు జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ జగ్గయ్య పేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు బుధవారం వినతి పత్రం అందనేశారు. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల సందర్భంగా అమ్మవారికి ఆనవాయితీ ప్రకారం పసుపు - కుంకుమలు సమర్పించుటకు అన్ని పార్టీల వారు ప్రభలు కట్టుకొని వస్తుండగా పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ కూడలి సమీపంలో టీడిపి,వైసీపీ వర్గీయలు మధ్యలో ఘర్షణలు జరిగాయని, పోలీసువారు ఏకపక్షంగా వైసీపీ 30 మంది కార్యకర్తల పైనే కేసులు కట్టడం బాధాకరం అని, ఈ సంఘటనపై క్షుణ్ణంగా పరిశీలించి దాడికి పాల్పడిన వారిపై కేసులు కట్టవలసిందిగా ఆ వినతిపత్రం ద్వారా డీసీపీని కోరారు. లేనిపక్షంలో పోలీసులు ఏ విధంగా అయితే ఏకపక్షంగా వ్యవహరిస్తారో అదే విధంగా ప్రజల మద్దతుతో అందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వినతి పత్రంలో వైసీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ డైరెక్టర్ నంబూరి రవి, న్యాయవాది శివరాత్రి పృద్వి, కన్నమాల శామ్యూల్ పాల్గొన్నారు.

## కేవీకే ఆధ్వర్యంలో గ్రామీణ కృషి అనుభవ శిబిరం

**జగ్గయ్యపేట మార్చి19 సూర్య న్యూస్** మండలంలోని గరికపాడులో ఉన్న డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే ) ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు మండలంలోని కొణకంచి గ్రామంలో బుధవారం విద్యార్థుల గ్రామీణ



అవగాహన కృషి అనుభవ కార్యక్రమం జరిగింది. బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు (రాము,వెంకట రమణ, రాహుల్, వంశీ చంద్ర, యదిద్య) గ్రామ వనరులు,సంస్థల చిత్రపటం, పంటల సరళిమరియు విశ్లేషణ, వ్యవసాయ సమస్యల విశ్లేషణ తదితర చిత్రపటాలను గ్రామ పెద్దలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు, గ్రామ పెద్దలు మరియు ఇతరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల చిత్రాలను రైతులు పరిశీలించి వారి అభిప్రాయాలను తెలియజేసారు.

# ప్రమాదమా లేక కుట్ర..!

**రథం ఘటనపై**
**స్పందించనిఉన్నతాధికారులు.!**
**చైర్మన్ మౌనం వెనక ఆంతరమేమిటి..!**
**ఈవో ఒకపక్క స్థానిక లీడర్ ఒకపక్క**
**ఫిర్యాదు పై స్పందించని అధికారులు....?**
**స్వామి కొండపై ఎందుకు ఇంత నిర్లక్ష్యం**
**సందర్శనానికి రావాల్సిన కలెక్టర్**
**వెనుదిరిగిన వైనం...!**
**ఆ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి**
**న్యాయం జరిగేనా.....!**

**నెల్లూరు మార్చి 19 సూర్య న్యూస్** జిల్లా లోని బోగోలు మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ రథోత్సవంలో అపకృతి చోటు చేసుకున్న సంగతి తెలిసిందే..ప్రతి ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఆఖరి రోజు నా కళ్యాణం అనంతరం రథోత్సవం కార్యక్రమం చేపడుతారు. వరస ప్రమాదాలతో కొండ బిట్రగుంట పుణ్యక్షేత్ర వాసులలో ఆవేదన వ్యక్తం అవుతుంది.. ప్రమాదమా లేక కుట్ర నా అని ప్రజలు చర్చించుకోవడం ఆసక్తిగా నెలకొంది.. రథం ఘటనపై ఇంతవరకు ఉన్నత అధికారులు స్పందించలేదు... చైర్మన్ మౌనం వెనుక ఆంతర్యం ఏమిటోనని పలువురు భక్తులు మండిపడుతున్నారు.. ఈవో ఒకపక్క స్థానిక లీడర్ విజయ్ మరో పక్క ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేశారు.. ఇది



ఇలా ఉండగా రథోత్సవంలో అపశృతి వెనుక కుట్ర కోణం ఉందంటూ ఆలయ ఈవో రాధాకృష్ణ చేసిన ఫిర్యాదు పై సందిగ్ధత నెలకొంది.. ఆలయ అధికారులు నిర్లక్ష్యం బాధ్యత రహిత కారణంగా రథోత్సవం నిలిపి పోయిన విషయం విధితమే.. రథాన్ని ముందుగా పరిశీలించకుండా ట్రైల్ రన్ నిర్వహించకుండా రథోత్సవం ప్రారంభించడంలో 20 అడుగులు కూడా ముందుకు కదలకముందే చక్రాల బేరింగ్స్ సిస్టంలో సమస్య తలెత్తి రథం ఆగిపోయింది... దీంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈవోను ఆయన సోదరుడు రాంబాబు పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. జిల్లా వ్యాప్తంగా భక్తుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవడంతో దేవా దేవాదాయ శాఖ తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు కుట్రకోణం మీదకు తీసుకువచ్చింది అని ఆరోపణ లేకపోలేదు..ఈ మేరకు ఈవో రాధాకృష్ణ ఆదివారం పోలీస్ స్టేషన్లో కుట్ర కోణంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు... సరైన ఆధారాలు లేకపోవడంతో పాటు భక్తులను అలజడికి గురి చేసే సున్నితమైన అంశాలు కావడంతో మంగళవారం సాయంత్రం వరకు పోలీసులు కేసు నమోదు చేయలేదు... అయితే ఇదే అంశం పైన పాత బిట్రగుంట కొండ బిట్రగుంట గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... ఈవో కొండపై తిష్ట వేసి అతని సోదరుడు పై దేవాదాయ శాఖ ఏ సి కి ఫిర్యాదు చేశారు.. స్వామి కొండపై ఎందుకింత నిర్లక్ష్యం కొండ బిట్రగుంట ప్రాంతవాసులు మండిపడుతున్నారు. రథం ఘటన జరిగి ఐదు రోజులు రోజులైనా ఇంతవరకు ఉన్నతాధికారులు దానిపై దృష్టి సారించలేదని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి తగున చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన నిరావధిక ధర్నా నిర్వహించేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం..ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఇప్పటికైనా న్యాయం జరిగేనా వేచి చూడాలి.

# గిరిజనులకు సాగుభూములు ఇవ్వాలి : సిపిఎం

**రుద్రవరం మార్చి 19 సూర్య న్యూస్** మండలం లోని కే కొత్తూరు చెంచు గూడెం లో నివసిస్తున్న చెంచులకు, మరియు హరి నగరం, ఆలమూరు ప్రాంతంలో నివ సిస్తున్న గిరిజనులందరికీ సాగుకు అనుకూలమైన ప్రభుత్వ బంజరు, ఫారెస్ట్ భూములు ఇవ్వాలని, లేకుంటే ఐ టి డి ఏ ద్వారా చెంచులకు ప్రభుత్వము కొనుగోలు చేసే అయినా వ్యవసాయ సాగు భూములు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి . రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుసభ్యులు టి .రామచంద్రుడు, మరియు గిరిజన గూడెం సీపీఎం నాయకులు , సౌరం హనుమంతు, పి అజయ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాల నుండి కొత్తూరు చెంచుగూడెంలో సుమారు 60 కుటుంబాల చెంచులు నివసిస్తుంటే, కేవలం 30 కుటుంబాలకు మాత్రమే 30



ఎకరాల సాగు భూమిని 25 సంవత్సరాల క్రితం ఇచ్చారని, ఈ భూముల్లో నీటి సౌకర్యం లేకపోవడం వల్ల వర్షం కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంటుందని కావున ప్రభుత్వం జోక్యంచేసుకుని భూముల్లో బోర్లు వేయించాలని, అలాగే భూమి లేని కుటుంబాలన్నింటికీ భూమిని ఇవ్వాలని, రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్న వారికి, రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, అర్హులైన వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకుల ముందు గిరిజనులు తమ ఆవేదనను వె ల్లబుచారు.

# సూర్య వెలుగు కథనానికి విశేష స్పందన

**సారు మాకు త్రాగునీరు ఇవ్వండి అనే శీర్షికకు స్పందించిన అధికారులు**

**యాడికి మార్చి 19 సూర్య న్యూస్** మండల పరిధిలోని కత్తిమానుపల్లి గ్రామంలో నీటి సమస్య గురించి సూర్య వెలుగు జాతీయ తెలుగు దిన పత్రికలో ప్రచురితమైన సంగతి





సారు మాకు త్రాగు నీరు ఇవ్వండి..!

నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న సంబంధిత అధికారులు..!

యాడికి మార్చి 18 సూర్య న్యూస్ వేసవిలో తాగునీటి కష్టాలు ఎక్కడ చూసినా మామూలుగా దర్శనమిస్తూ ఉంటాయి.కానీ మండలంలో పూర్తిగా వేసవి రాకమునుపే తాగునీటి క ష్టాలు ప్రజలను చుట్టూ ముడుతున్నాయి. మండలంలోని కత్తి మానుపల్లి, విన్నేపల్లి, గ్రామాలలో మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో కూడా తాగునీటి కష్టాలు వేసవి రాకమునుపే దర్శనమి స్తున్నాయి.ఆయా గ్రామాల్లోని ప్రజలు పనులు వదులుకొని ట్యాంకర్లు వచ్చినప్పుడు లేదంటే బోర్లు ఉన్న పొలాల దగ్గరికి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. తాగునీటిని కనీసం మూడు రోజులకు ఒకసారైనా కుళాయిలకు వదలాలని లేదంటే కూలి పని చేసుకునే మాకు నీళ్ళు తెచ్చుకోవడమే పెద్ద కూలీ పని అవుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. చిన్నపాటి రిపేర్లు ఉన్న బోర్లను మోటార్ కేబుల్ లను రిపేర్ చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని పంచాయతీ అధికారులు తమ గ్రామం వైపు ఒకసారి దృష్టి సారించి తమ సమస్యలు తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సూర్య

www.suryavelugu.in
19 Mar 2025 - Page 10

తెలిసినదే కథనాన్ని చూసి స్పందించిన అధికారులు బుధవారం ఉదయం కత్తిమానుపల్లి గ్రామానికి వెళ్లి బోరు రిపేరు చేయడం జరిగింది. ప్రజలు అడిగిన వెంటనే దాహార్తి తీర్చడానికి పూనుకున్న యాడికి పంచాయతీ అధికారులను కత్తిమానుపల్లి గ్రామ ప్రజలు మెచ్చుకున్నారు.వేసవిలో నీటి ఎద్దడిని గుర్తించి తొందరగా బోరు రిపేరు చేయించినందుకు అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని కత్తిమానుపల్లి గ్రామ ప్రజలు సూర్య వెలుగు జాతీయ దినపత్రిక విలేకరి ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి కి తెలిపారు.

# ట్రాఫిక్కు నీటి సమస్యను పరిష్కరించాలి

**గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేత**

**హిందూపురం మార్చి 19 సూర్య న్యూస్** పురంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జి యం శేఖర్ సూచనలు మేరకు ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలనా లక్ష్యంలో భాగంగా




హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో గ్రీవెన్స్ డే ఏర్పాటు చేయడం జరిగినది .ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన పురంలో ట్రాఫిక్ సమస్యల , నీటి సమస్య పైన మున్సిపల్ చైర్ పర్సన్ డి .ఈ. రమేష్ కి , మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాస్ కి మెమోరాండం ఇవ్వడం జరిగినది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభివృద్ధి ధ్యేయంగా పెట్టుకొని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది అందులో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ డే ఏర్పాటు చేయడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం మరింత సులువు అయిందని ఈ సందర్భంగా గ్రీవెన్స్ డే ఏర్పాటుకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి ,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి హిందూపురం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవితేజ రెడ్డి, అశోక్, రవి, సత్యనారాయణ,రవి, అనిల్ కుమార్,ప్రవీణ్, హరవి,కార్తీక్,వినయ్ , నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ కళ్యాణ మండపం..!

**చిన్న చిన్నముశిడీవాడ 113,168 ప్రభుత్వ భూమి కబ్జా..?**

**4 పిల్లర్లతో డిజైన్ 2 కలెక్షన్ ఆధ్వర్యంలో భారీ కళ్యాణ మండపం..!**


**విశాఖపట్నం/పెందుర్తి 19 సూర్య న్యూస్:** జీవీఎంసీ, జోన్8, 97వార్డ్, పెందుర్తి, చిన్నముసిడివాడ, బి.ఎ నెంబర్1086/4273/బి/జడ్8/సిడిఎ/2024 వ్యక్తిగత



నివాసయోగ్యమైన అనుమతులతో స్కెల్టు జి ప్లస్ టు అనుమతులు కొరకు సదరు ఎల్టిపి జి మురళీకృష్ణ అప్లోడ్ చేసి ఉన్నారు అయితే ఇది సర్వే నంబరు 168, 113 ప్రభుత్వ సర్వే నంబర్లలో ఉందని స్థానికులు వాదన పెందుర్తి తాసిల్దార్ ఈ నిర్మాణాలకు పర్యవేక్షించకుండానే అనుమతులు ఇచ్చారని స్థానికులు మండిపడుతున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వే రిపోర్ట్ మార్చి పెట్టిన ప్లాన్ అప్రూవల్ చేశారని స్థానికుల మండిపడుతున్నారు, వ్యక్తిగత నివాసయోగ్యమైన అనుమతులు పొందుతూ భారీ ఎత్తున కళ్యాణ మండపం నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ప్లాన్ లో చూపించిన స్క్వేర్ మీటర్స్ కన్నా అదనంగానే నిర్మాణం కొనసాగుతుంది పైగా ఇది రెవెన్యూ భూముల ఉందని స్థానికులు వాదన దీనిపై కమిషనర్ విశాఖ జిల్లా కలెక్టర్ ఆర్డిఓ పర్యవేక్షించాలని ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని స్థానికులు కలెక్టర్ డిమాండ్ చేస్తున్నారు.పూర్తి వివరాలు త్వరలో...

# 108 వాహనంలో ప్రసవించిన మహిళ

**మహబూబాబాద్ మార్చి19 సూర్య న్యూస్:** నేటి కాలంలో సాధారణ ప్రసవాలు అరుదుగా ఉంటున్న నేపథ్యంలో ఈ విధంగా మార్గమధ్యంలో సహజ ప్రసవం జరగడం,



గ్రామస్థులందరినీ ఆనందా నికి గురిచేసింది పూర్వం సకల జీవులకు సహజ ప్రసవాలు జరిగేవి.అదే విధంగా మనుషులకూ సాధారణ ప్రసవాలు సహ జంగా జరిగేవి.అయితే ఈ కాలంలో మన ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పులు కారణంగా సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గుముఖం పట్టినట్టు అనిపిస్తోంది. వైద్యుడిని నారాయణుడి రూపంగా భావించి, ప్రతి సమస్యకు ఆయనే పరిష్కారం అని నమ్ముతున్న పరిస్థితుల్లో, అలాంటి ఒక ఘటన మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలంలో చోటుచేసుకుంది.కంబాల పల్లి కొత్తూరు గ్రామానికి చెందిన ఎమ్.సింధుజా పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్సు కు కాల్ చేశారు.వెంటనే స్పందించిన సిబ్బంది బాధితురాలిని వాహనలో ఎక్కించుకొని మార్గ మధ్యలో వెళ్తుండగా నొప్పులు రావడంతో నార్మల్ డెలివరీ చేశారు. డెలివరీ అనంతరం బాలింత మహిళను గంధంపల్లి పీహెచ్సీలో అడ్మిట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఈఎమ్ టి నవీన్, పైలట్ రాంబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏమైంది..?

**హెచ్చరిక బోర్డు తొలగించిన వారిపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు పెట్టాలి**

**విశాఖపట్నం/ పెందుర్తి మార్చి19సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్8, 97వార్డ్ లో ప్రభుత్వ భూమి కబ్జాకి గురైంది ఈ రెవిన్యూ సిబ్బంది నెలకొల్పిన హెచ్చరిక బోర్డును తొలగించి ఆ ప్రదేశాన్ని కబ్జా చేసి పక్క నిర్మాణాన్ని చేపడుతున్నారు,జీవీఎంసీ,జోన్8,97వవార్డు



గోపాలకృష్ణానగర్, సుజాతనగర్ సచివాలయం సంఖ్య 497,ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన బోర్డును తొలగిస్తూ కబ్జాకు పాల్పడ్డారు కొందరు బడా నాయకుల అండతో కబ్జా రాయుళ్లు,ఇంత బేషారుతుగా కబ్జా చేసిన స్థలానికి సర్వే రిపోర్ట్ లు ఇచ్చేసారు ప్లాన్ ఇచ్చేసారు అధికారులు అందరూ రంగంలోకి దిగిపోయి కబ్జాదారునికి సహకరించి నిర్మాణాన్ని పూర్తి చేయడానికి సర్వ ప్రయత్నాలు మొదలుపెట్టేశారు,ఇటు రెవెన్యూ అటు జీవీఎంసీ, ఎవరికి వారు నచ్చినంత ప్యాకేజీలు తీసుకుని ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేస్తున్నారు ప్రభుత్వ రంగ సంస్థల పని చేస్తున్న ఉద్యోగులు ముఖ్యంగా రెవిన్యూ జివిఎంసి అధికారులు కబ్జారాయులకు కొమ్ముకాస్తూ వారికి సర్వే నంబర్లు రిపోర్టులు మొదలగు అంశాలపై పెందుర్తి తాసిల్దార్, జీవీఎంసీ ప్లానింగ్ సిబ్బంది కబ్జారాయులకు సహకరిస్తూ ప్రభుత్వ స్థలాలను కాజేస్తున్నారు అధికారులు ప్రైవేట్ వెంచర్లు వేసినట్టు ప్రభుత్వ భూములు లేవోట్లు మాదిరిగా అమ్మేస్తున్నారు గోపాలకృష్ణ పురం లో రోడ్ నెంబర్ 4 లో ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు పెట్టాలని స్థానికులు కలెక్టర్ ఉన్న డిమాండ్ చేస్తున్నారు.


# రజశేఖర్ దీక్షితుల కు గౌరవ డాక్టరేట్



**చౌడేపల్లి మార్చి 17సూర్య న్యూస్:** అభీష్ట మృత్యుంజయ స్వామి ప్రధాన అర్చకులు స్థానికం రాజశేఖర్ దీక్షితులు కి వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ వారు సన్మానం చేసినారు ఎందుకనగా కలకత్తా నగరం నందు డాక్టరేట్ బిరుదు తీసుకున్నందుకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఇస్తా నాగలక్ష్మి వాసవి క్లబ్ గౌరవాధ్యక్షు లు రామకుమార్ వాసవి క్లబ్ అధ్యక్షులు అన్నం రంగవల్లి అమరావతి శ్రీనాథ్ సెక్రటరీ సెక్రెటరీ బి. లోకేష్ కోశాధికారులు కలపాటి వాని అమరావతి అమరనాథ్ మరియు వాసవి క్లబ్ వనితా క్లబ్ సభ్యులు, చౌడేపల్లి ప్రజలు హాజరైనారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం

**చర్ల మార్చి 19 సూర్య న్యూస్:** సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి కార్య క్రమాన్ని బుధవారం ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు నిజాం సర్కార్కను ముచ్చెమటలు పట్టించిన తెలంగాణ వీర వనిత మల్లు స్వరాజ్యం ఆమె మాటనే తూటాగా మలిచి ప్రజా సమస్యల కోసం భూమి కోసం పోరాటం చేసి నైజాం సర్కారుకు ఎదురు తిరిగిన యోధురాలు మల్లు స్వరాజ్యం 1978 నుండి 1983 వరకు ఎమ్మెల్యేగా శాసనసభలో ఆమె గళాన్ని ప్రజా సమస్యల కోసం ప్రశ్నించింది అని అన్నారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఊడుగుల షారోను గిరిజన సంఘం మండల కార్యదర్శి వరదల వరలక్ష్మి ,పార్టీ సభ్యులు పార్వతి, ధన, లక్ష్మి, మంగ పాల్గొన్నారు.

**బిజెపి పార్టీ గౌడ కులస్తుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన**

# మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

**ధర్మవరం మార్చి19 సూర్య న్యూస్** మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ చొరవతో మరియు ఆశీస్సులతో ధర్మవరం బాలికల జూనియర్ కళాశాల వద్ద వేసవి వేడిమి నుండి





ప్రజలకు ఉపశమనం కలిగిం చేందుకు ధర్మవరం బిజెపి పార్టీకి చెందిన ఈడిగ గౌడ సంఘం నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు తాగునీరు అందిం చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూవేసవి కాలంలో ప్రజలకు తాగునీరు లభించేందుకు వీలుగా ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా , సంతోషంగా ఉంది. ప్రజల అవసరాలను గుర్తించి ఈ ప్రయత్నం చేపట్టిన మంజునాథ గౌడ్,చంద్రశేఖర్ గౌడ్,ఓం ప్రకాష్ గౌడ్, ముత్యాలు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాముల వ్వాలి. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు ప్రభుత్వ పథకాలను ఉపయో గించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, డోలా రాజారెడ్డి, శ్యామరావు,శంకర చంద్రా, నబీ రసూల్,జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు, అంగజాల రాజు, కుంచపు నారప్ప,రూరల్ నాయకులు వీరనారప్ప,ఆనంద్ ,మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**తలారి హరీష్ మిత్ర పార్థివ దేహాన్ని సందర్శించిన...**

# మాజీ మంత్రివర్యులు, పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు

**విజయవాడ మార్చి 19 సూర్య న్యూస్** వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి హరీష్ మిత్ర అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా హరీష్ మిత్ర మృతి పట్ల మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు దిగ్భ్రాంతి వ్యక్తపరుస్తూ భవానీపురం లోని



ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లోని హరీష్ మిత్ర నివాసం నందు ఉంచిన హరీష్ మిత్ర పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం హరీష్ మిత్ర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సునీత విలియమ్స్ కి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వెంకటేష్ శుభాకాంక్షలు

**హిందూపురం మార్చి 19 సూర్య న్యూస్** భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్ అద్భుతమైన అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేసి భూమి పైకి తిరిగివచ్చిన సందర్భంగా రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వెంకటేష్ ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టారైనర్'లో సునీత, విల్మోర్ లు ఐఎస్ఎస్ కు వెళ్లారని 8 రోజుల్లో పూర్తవాల్సిన ఈ అంతరిక్ష ప్రయాణం



స్టారైనర్ లో సాంకేతిక సమస్యల కారణంగా 9 నెలల పాటు పొడగించబడింది, అయినప్పటికీ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి అంతరిక్షంలో ఎక్కువ రోజులు గడిపిన మహిళా వ్యోమగామిగా సునీతా విలియమ్స్ కొత్త రికార్డు నెలకొల్పారని, ఆమె పేరు అంతరిక్ష పరిశోధనా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, సునీతా విలియమ్స్ వంటి మహనీయులు దేశ యువతకు ముఖ్యంగా మహిళలకు ప్రేరణగా నిలుస్తారని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వెంకటేష్ అన్నారు.

# బిజెపి పాలన నుంచి దేశాన్ని కాపాడుకుందాం

**ఆర్ఎస్పి పార్టీ నియోజకవర్గం కన్వీనర్ దాసర్ నరసింహులు**

**ధర్మవరం మార్చి 19 సూర్య న్యూస్** ధర్మవరం ఆర్ ఎస్ పి 85 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన సవరణ చట్టాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.ధర్మవరం నగరంలోని శారద నగర్ బేధా బుడగ జంగం కాలనీలో రేవలేషనరీ సోషలిస్ట్ పార్టీ 85వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. అనంతరం రెవలేషనరి సోషలిస్ట్ పార్టీ ధర్మవరం మండల మండల కన్వీనర్ దాసరి నరసింహులు మరియు %ూాఖ% ప్రగతి శీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేనన్ని కులాలు మతాలు భారతదేశంలో వున్నాయి అన్నారు. ఇలాంటి దేశంలో బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ లాంటి మతోన్మాదుపార్టీ లు దేశంలో ప్రజల యొక్క ఐక్యతను దెబ్బతేసేవిధంగా ప్రజల మధ్య చిచ్చు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలోదేశంలో




మతసమారష్యాన్ని,సమగ్రతను,సౌభ్రాతృత్వాన్ని కాపాడుకోవా లంటే బిజెపి ప్రభుత్వం తెచ్చిన పురసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. అదేవిధంగా దేశంలో ఆర్ఎస్పీ పార్టీ గత 56 సంవత్సరాలుగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజల సమస్యల పైపోరాడుతుంద న్నారు. భవిష్యత్తులో ప్రజల సమస్యల పైన నిరుద్యోగ సమస్యల పైన రాజీలను పోరాటాలలో ముందుంటామణి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వినయ్ కుమార్ ఈబుధి కుల్లాయప్ప, ఆర్ఎస్పి పార్టీ నాయకులు రాందాస్, చంద్ర, బయన్న,మరియు ఆర్ఎస్పి పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం పి ఎస్ యు నాయకుల, భార్గవ్,తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# స్పందించిన జడ్జి

**మతి స్థిమితం లేని యువతికి వైద్యం**

**కాకినాడ బ్యూరో మార్చి 19సూర్య న్యూస్** సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగరంలో మతిస్థిమితం లేక శరీరంపై సగం దుస్తులు కప్పుకుని తిరుగుతున్న యువతికి



మానవీయ కోణంలో ఒక జడ్జి స్పందించగా ఆమె ఆదేశాలతో వైద్యం అందుతోంది పైగా ఆ మతిస్థిమితం లేని యువతికి జడ్జి సహకారంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించడమే కాక మామూలు స్థితికి వచ్చే పరిస్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది దీనికి సంబంధించిన వివరాలను లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, మూడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి పి కమలాదేవి బుధవారం కోర్టు ప్రాంగణంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తాను బయటకు వస్తుండగా మతిస్థిమితం లేక ఒంటిపై సగం దుస్తులు కప్పుకొని అక్కడక్కడ తిరుగుతున్న యువతిని చూచానని దీంతో ఆమె ఆచూకీ గమనించాలని తమ సిబ్బందితో పాటు పోలీసులకు తెలియజేశానన్నారు. ఆమె సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగర ప్రాంతాల్లో ఈ విధంగా తిరుగుతుందని పోలీసులు బదులివ్వడంతో తాను ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. ఈ విషయంపై ఆమెకు మానసిక వైద్యం అందివ్వాలని వైద్యులు దిశ వన్ స్టాప్ సిబ్బంది తెలియడంతో తాను ప్రత్యేకంగా రిసెప్షన్ అనే ఆర్డర్ నిచ్చానని దీంతో ఆమెకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ఆమె వివరాలు కొద్దిగా తెలుసుకున్నామని కమలాదేవి చెప్పారు. ఆ యువతి కాకినాడ నగరానికి చెందినట్లుగాను వైద్య విద్య చదివినట్లుగా విచారణలో తేలిందన్నారు. త్వరలోనే ఆ యువతిని పూర్తి వివరాల సేకరించిన పిమ్మట వారి ఇంటికి పంపిస్తామని చెప్పారు. ఈ విధంగా మతిస్థిమితం లేక ఎంతోమంది యువతులు దుస్తులు లేకుండా తిరిగేవారు ఉన్నారని వారి పట్ల ఎంతో దయగా వ్యవహరించాలని వీరి కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఉపయోగించుకుని అండగా నిలవాలని కమలాదేవి హితవు పలికారు.

# భవిష్యత్తు బాటకు టెన్త్ తొలి మెట్టు

**విద్యార్థుల వీడ్కోలు వేడుకలో హెచ్ఎం రవిలాదేవి**

**బూర్గంపాడు మార్చి 19 సూర్య న్యూస్ :** విద్యార్థుల "భవిష్యత్తు" బాటకు తొలిమెట్టు పదవతరగతి అని, అత్యుత్తమ మార్కులను సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,





పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని హెచ్ఎం రవిలాదేవి ఆకాంక్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ప్రధానోపాధ్యాయులు రవిలాదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రవిలాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, చెడు అలవాట్లు కలిగి ఉండకూడదని, లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని, తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతాయని, వారి ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తాయని విశదీకరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి గణిత ఉపాధ్యాయుడు నాగేశ్వరావు మాట్లాడుతూ... ఉత్తమ ఫలితం అన్ని సబ్జెక్టులలో 80 శాతం మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి ఉన్నత చదువుల నిమిత్తం రూ.5వేల నగదును బహుమానంగా అందిస్తానని ఆయన వీడ్కోలు సభలో తెలిపారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత విద్యార్థులకు హాల్ టికెట్లతో పాటు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు. వీడ్కోలు సభలో విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రవిలాదేవి, పీడీ విద్యాసాగర్, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, శంకర్, రామకృష్ణ, నాగేశ్వరావు, రత్నకుమారి పలువురు ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**మా ముద్దుల కూతురు క్రితికకు...**

# పుట్టినరోజు శుభాకాంక్షలు: పూజిత

**ధర్మవరం మార్చి 19 సూర్య న్యూస్** పట్టణంలోని తారక రామాపురం లో నివాసం ఉంటున్న గుజ్జల పూజిత ముద్దుల కూతురు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న క్రితిక




కు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈరోజుటితో నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా మా ముద్దుల కూతురుకు పుట్టినరోజు శుభాకాంక్షలు క్రితిక నువ్వు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ కలియుగ దైవం శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ఎల్లవేళలా నీపై ఉండాలని అదేవిధంగా పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులు నీపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నీకు మరొక్కసారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వారు మీ అమ్మ గుజ్జల పూజిత, మీ అన్న కిశాంక్, మీ తాతయ్య లింగన్న, మీ అమ్మమ్మ నాగమణి, మీ మామయ్య తేజ, మరియు మీ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు..

**శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం విచ్చేసిన**

# కర్నాటక రాష్ట్ర కోలార్ ఎమ్మెల్యే

**మంత్రాలయం మార్చి 19 సూర్య న్యూస్** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నాటక రాష్ట్రం కోలార్ ఎమ్మెల్యే డాక్టర్ జి. మంజునాథ్



బుధవారం విచ్చేశారు. వీరికి ముందుగా శ్రీ మఠం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీ మఠం అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట శ్రీ మఠం పి ఆర్ ఓ వ్యాసరాజాచార్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ హరినారాయణను**

# వెంటనే అరెస్ట్ చేయాలి..

**విద్యార్థి యువజన ప్రజాసంఘాలు**

**ప్రొద్దుటూరు మార్చి 19 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలోని శ్రీ గీతాశ్రమం నందు బాడుగ బిల్డింగ్ లో నడుస్తున్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ పీజీ కళాశాల కరస్పాండెంట్ హరినారాయణ, గౌరీశంకర్ లను వెంటనే అరెస్ట్ చేయాలని విద్యార్థి యువజన ప్రజాసంఘాల పట్ల కుల సంఘాల పట్ల దౌర్జన్యం ధోరణిలో వ్యవహరించడం తగదని ప్రొద్దుటూరు తాహసిల్దార్ కి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ యొక్క గుర్తింపు, సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు 99 సంవత్సరాలకు పొందిన అగ్రిమెంటు విషయం సంబంధించి అటానమస్ గురించి న్యాక్ గురించి అధికారులకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేస్తే అధికారులు ఎంక్వయిరీ కు వస్తే విద్యార్థి యువజన ప్రజా సంఘాల పట్ల ఫీలింగ్ ప్రదర్శిస్తూ అనేక ఆరోపణలు చేయడము డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ జిల్లా ఎస్పీ కి తప్పుడు ఫిర్యాదులు చేస్తామని సోషల్ మీడియా వేదికగా అనేకమందికి అతని అటానమస్ కాలేజీ యొక్క లెటర్ ప్యాడ్ లో విద్యార్థి సంఘాల యొక్క పర్సనల్ విషయాలను షేర్ చేయడం విద్యార్థి సంఘాలను భయభ్రాంతులకు గురి చేయడము జరుగుతా ఉంది అనేక అవినీతి కార్యక్రమాలు చేస్తూ ఏ అధికార పార్టీ ఉంటే ఆ అధికార పార్టీలో ఉంటూ కనీస ఫ్యాకల్టీ గాని



సదుపాయాలు కూడా సరైన రీతిలో లేవు యూనివర్సిటీని యుజిసి వారిని ప్రభుత్వాలను తప్పుదారి పట్టిస్తూ తప్పుడు దారిలో అటానమాస్ న్యాక్ గుర్తింపు పొందిన ఈ వ్యక్తి సంఘాలను చులకన స్వభావంతో రాష్ట్ర నాయకులను చులకన బావ స్వభావంతో మాట్లాడడం తప్పుడు మార్గంలో అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేయడం హరినారాయణకు సాటి హరినారాయణ వెంటనే అరెస్ట్ చేసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన కేసును బయటికి తీయాలని అక్కడ ఈవో ని విద్యార్థి సంఘాలుగా అడుగుతే 2027 జులై వరకు మాత్రమే అతనికి పర్మిషన్ ఉందని అతనికి ఎటువంటి అటానమస్ అర్హతలు లేవని ఇది పూర్తిగా నామ ఎరుకలయ్య ఆశ్రమ ఆస్తులని హరి నారాయణ కు స్వతంత్ర ఆస్తి కాదని దీనికి అటానమస్ అర్హతలు లేవని విద్యార్థి యువజన ప్రజాసంఘాలుగా ప్రభుత్వానికి తెలియజేశారు స్థానిక మైదుకూరు రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం తెలియజేశారు తక్షణమే హరి నారాయణ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించాలని అనేక అక్రమాలకు పాల్పడిన ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని విద్యార్థుల ను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వ అధికారులే నడపాలని విద్యార్థి యువజన సంఘాలుగా జిల్లా అధికారులను కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు గద్దం నరసింహులు, జగన్,జయరాజ్, జగదీష్,ప్రతాపరెడ్డి, బయన్న,ఓబులేసు, దాసు తదితరులు పాల్గొన్నారు.

# ఆ బిల్డర్ మనవాడే...!

**ఆ అక్రమ నిర్మాణం జోలికి వెళ్లొద్దు...?**

**బిల్డర్ కు సిటీ ప్లానర్ కు డీల్ సెట్ చేసిన ప్లానింగ్ సెక్రటరీ...?**

**విజయవాడ మార్చి 19 సూర్య న్యూస్** విజయవాడ వన్ టౌన్ 53వ డివిజన్ చేపల మార్కెట్ సందులో శివాలయం గుడి పక్కన ఉన్న బిల్డింగ్ పైన అక్రమ నిర్మాణం




చేపట్టేందుకు ఓ మార్వాడి సెట్ దగ్గర నుండి టాపి మేస్త్రి శ్రీను కాంట్రాక్ట్ తీసుకొని ప్లాన్ లేకుండా వేసేందుకు ప్లానింగ్ సెక్రటరీ దిలీప్ తో మాట్లాడగా సిటీ ప్లానర్ తో డీల్ సెట్ చేసిన తరువాత అక్రమ నిర్మాణానికి నాంది పలికింది. ఇదిలా ఉండగా అక్రమ నిర్మాణంపై ఓ ప్రముఖ దినపత్రికలో వార్తలు రాగానే ఆ ప్రముఖ దినపత్రికను కవర్ చేసుకోవాలని సిటీ ప్లానర్ ఆదేశించగానే వెంటనే రంగంలో దిగిన ప్లానింగ్ సెక్రటరీ దిలీప్ ఆ ప్రముఖ దినపత్రిక కు డీల్ సెట్ చేసి కవర్ చేశారు. ఆ తరువాత ఈ అక్రమ నిర్మాణం సక్రమమైపోయి చక చక వేగవంతంగా పనులు ముందుకు సాగాయి. తాజాగా ఈ వ్యవహారం అంతా బయటకు పోక్కగానే ఇది అక్రమ నిర్మాణమని ఈ అక్రమ నిర్మాణానికి ఎటువంటి ప్లాను లేదని సిటీ ప్లానర్ ఆశీస్సులు మెండుగా ఉండటంతో ఈ అక్రమ నిర్మాణం సక్రమం అయిపోయిందని శివాలయం సందులో ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై విజయవాడ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ కలిసిన**

# అనంతపురం వైసిపి నేత ఆలూరు సాంబశివరెడ్డి

**బుక్కరాయసముద్రం మార్చి 19 సూర్య న్యూస్** తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని



మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి అనంతరం పుష్పగుచ్ఛం అందజేసిన శింగనమల మండల మండల కేంద్రానికి చెందిన పలువురు వైయస్సార్సీపి నాయకుడు ఈ సందర్భంగా నాయకులతో ఆప్యాయంగా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడాలని ప్రజలకు తోడుగా కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు శింగనమల మండల కో-ఆప్షన్ సభ్యులు అలీభాష , మాజీ యూత్ కన్వీనర్ జెల్లీ శ్రీనివాసులు యాదవ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు బెస్త వెంకటనారాయణ, జిల్లా యువజన విభాగ కార్యదర్శి కొప్పెర్ల నాగవర్ధన్ రెడ్డి, మాజీ యూత్ కన్వీనర్ దుద్దుకుంట భాస్కర్ రెడ్డి, మాజీ డీలర్ లగ్గిశెట్టి రాజు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ చిట్టి మైనార్టీ నాయకులు బొంకు పక్రుద్దీన్, అబ్దుల్లా, ఆటో దాదు దితరులు పాల్గొన్నారు.

**పిఠాపురంలో చేయూత**

# నిత్యాన్నదానం ప్రారంభం

**కాకినాడ బ్యూరో పిఠాపురం మార్చి 19 సూర్య న్యూస్** ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ ఆశీస్సులతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో పిఠాపురం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్య అన్నదానం కార్యక్రమం మొదలు పెట్టడం చాలా సంతోషం అని కౌడా చైర్మన్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి అన్నారు. బుధవారం పిఠాపురం పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు, రోగి సహాయకులకు నిత్య



అన్నదానం కార్యక్రమాన్నీ ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల రామ స్వామి మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని ఎంతో మందికి అన్నం పెట్టిన ఆంధ్ర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాన్నీ పిఠాపురంలో మొదలుపెట్టి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన చేయూత సంస్థ ఫౌండర్ మొండి రవికుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎం ఎల్ సి పేరబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ఎం ఎల్ సి గా నా తొలి కార్యక్రమం ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందం ఉంది అని చేయూత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అన్ని ఏంతో మందికి సహాయం అందిస్తున్నాయి అని సంస్థ కి ఏ విధమైన సహాయ, సహకారాలు కావాల్సిన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని తెలిపారు. ఆసుపత్రి సూపరిండెంట్ పి.సుజాత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని మా ఆసుపత్రిలో ఏర్పాటు చేసి ఎంతోమందికి సహాయం చేస్తున్నారని సహకరించిన జిల్లా వైద్య అధికారిణికి, జిల్లా కలెక్టర్ కీ ధన్యవాదములు తెలియచేశారు. వారితో పాటు డాక్టర్ల బృందం,ఆసుపత్రి కమిటీ మెంబర్లు బొజ్జా కుమార్, వేనుం సురేష్ , పిఠాపురం పట్టణ జనసేన, టీడిపి నాయకులు అభిమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,చేయూత స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ అలీమ్ ,సభ్యులు చింతా పవన్ కళ్యాణ్ , ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, నాయకులకు పుర ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు పిఠాపురం చేయుత టీం సభ్యులు నీలం దయా సాగర్, సుంకర అనిల్ , కట్టా నాగేశ్వర రావు , సియాదుల శ్రీమాన్ నారాయణ , కాకి రాంబాబు ధన్యవాదములు తెలియచేశారు. ఈ చేయూత నిత్యాన్నదాన కార్యక్రమానికి విరాళాలు ఇచ్చే దాతలు 8639727476 కీ సంప్రదించవచ్చు అని తెలియచేశారు.

# మావోయిస్టుల భారీ స్మారక స్థూపం కూల్చివేత

**చర్ల మార్చి 19 సూర్య న్యూస్ :** ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రం,బీజాపూర్ జిల్లా,ఉసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమవరం గ్రామంలో మావోయిస్టులునిర్మించిన భారీ స్మారక స్థూపాన్ని భద్రతా బలగాలు జేసీబీ తో





కూల్చి వేశారు. అంతే కాకుండా సుక్మా జిల్లాలోని భీజ్జీ పోలీస్ స్టేషన్, భద్రతాదళాలు పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. పోలీస్ స్టేషన్ భీజ్జీ ప్రాంతంలోని డాంటెషురం ఫారెస్ట్ హిల్ప్రాంతంలో నక్సలైట్స్ దాచిన ఒక బిజిఎల్ లాంచర్, 12 బోర్ రైఫిల్రెండు రౌండ్లు, 55 జెలటిన్ స్టిక్స్ డంప్ ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు.

# ప్రమాదాల జరుగుతున్న గుంతలు పూడ్చరా.!

**ప్రధాన రహదారి మరమ్మతులు చేయాలని రోడ్డుపై బైఠాయించిన బిఆర్ఎస్ నేతలు...చెదరగొట్టి అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**మణుగూరు మార్చి 19 సూర్య న్యూస్:** మణుగూరు నుండి ఏటూరు నాగారం వెళ్లే ప్రధాన రహదారి అడుగు లోతు గుంతలుగా మారింది. మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్డు వరకు అడుగు లోతు గుంతలమయమై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం సురక్ష బస్టాండ్ సమీపంలో మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగం నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం మాజీ జెడ్పిటిసి పోశం మాట్లాడుతూ నిత్యం బిటిపిఎస్ కు బొగ్గు సరఫరా చేసే లారీలు, వివిధ రకాల వాహనదారులు రాకపోకలు సాగించే సమయంలో రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. కొంతమంది ప్రమాదంలో శాశ్వత వికలాంగులవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక ఎమ్మెల్యే గాని, ఆర్.అండ్.బి అధికారులు గానీ ప్రమాదంలో ప్రాణాలు పోతున్న పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రధాన రహదారి వెంబడి



వాహనదారులు ప్రయాణం సాగించాలంటే ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతే కాకుండా మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారిపై ఉన్న సెంట్రల్ లైటింగ్ వెలగడం లేదని స్థానికులు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోకుండా కాలం వెలదీస్తున్నారని విమర్శించారు. మండలంలో నెలకొన్న సమస్యలపై సురక్ష బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తూ నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్, మండల కో కన్వీనర్ నూకారపు రమేష్, సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఆవుల నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, తాతారమణ, మేకల రవి, పోడుతూరి విక్రమ్, మండల యువజన విభాగం అధ్యక్షుడు భోశెట్టి రవిప్రసాద్, టౌన్ యూత్ అధ్యక్షులు గుర్రం సృజన్, ఆవుల శ్రీను, విద్యార్థి విభాగం అధ్యక్షులు తాళ్లపల్లి రాహుల్ గౌడ్ పెండ్యాల శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ళకు అన్నం పెట్టిన ఘన చరిత్ర టిడిపిదే...

**మండల పార్టీ -అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**ఆసుపత్రిలో అన్నప్రాసనం...ప్రజా పాలనకు రోల్ మోడల్**

**జయహో బాబు.. జయహో.. అంటూ కూటమి ప్రభుత్వం పై అనార్థుల హర్షతీరేఖాలు...మండల కస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్**

**చిన్నగొట్టిగల్లు మార్చి 19 సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు అన్నం పెట్టిన ఘన చరిత్ర ఒక తెలుగుదేశం పార్టీదేనని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ 1986 న అప్పటి వరకూ సంక్షేమం అంటే ప్రభుత్వాల భిక్షే నని.... దాన్ని అన్నార్థుల హక్కుగా మలిచిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు ..! అప్పటి వరకు సంక్షేమం అంటే నేతలు విదిలించే మెతుకులే... . దాన్ని అన్నా క్యాంటీన్లతో ఆత్మగౌరవంగా అందుకునేలా చేసిన చరిత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దన్నారు. చెమట చిందించిన చేతులు దీనంగా చాచకూడదని.. కాయకష్టం చేసే పేదలు తమ కడుపులు మాడ్చుకోకూడదని.. అన్నపూర్ణ వంటి తెలుగు రాష్ట్రంలో .... అన్నమో రామచంద్రా అంటూ ఏ ఒక్కరూ ఘోషించకూడదని ఆసుపత్రికి వచ్చే రోగులకు కూడా అన్నదాన సౌకర్యం కల్పించడం సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు ఇందుకు ప్రభుత్వం ప్రజలుచేత అత్యంత ఆదరణపొందుతున్నదన్నారు .ఎన్నో ఇబ్బందులు తో ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రభుత్వం అన్నదానం చేయడం రాజకీయ చరిత్రకు ఒక నూతన అధ్యయనం అన్నారు. ఇలా ఎన్నో అనితర సాధ్యమైన పథకాలు ప్రవేశపెట్టి ప్రజలు



మన్ననలు పొదుతుండడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ సంక్షేమానికి ఆయనో బ్రాండ్ అంబాసిడర్అని ఆంధ్రప్రదేశ్కే కాదు.. యావత్ భారతానికీ సంక్షేమాన్ని పరిచయం చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు సంక్షేమంతోనే సరిపెట్టకుండా.. అభివృద్ధి ఆవశ్యకతనూ గుర్తెరిగి.. "సంక్షేమం - అభివృద్ధిని" జోడెడ్ల బండిలా ముందుకు నడిపించిన రథసారథి ఆయన అని అన్నారు .. పథకాల అమల్లో ప్రత్యేకంగా నిలిచిన చంద్రబాబు నాయుడు, పరిపాలనలో తనదైన మార్క్ చూపించారన్నారు . ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితమైన పాలనను ప్రజల చెంతకు చేర్చిన ఘనత బాబు దే అన్నారు . పేదల సంక్షేమానికి, బలహీనవర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసి . మహిళా సాధికారత అంటే ఏంటో చేసి చూపించారు. రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు. విదేశాల నుంచి పెట్టుబడుల్ని ఆహ్వానించి అభివృద్ధికి బాటలు వేయడం.... మొత్తంమీద .. ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రజాపాలనకు రోల్మోడల్గా తీర్చిదిద్దారన్నారు . నాయకుడిగాకంటే ధర్మపీఠంపై కూర్చున్న సంఘసేవకుడిగా,సంక్షేమానికి ఆయన ఒక చెదరని సంతకం అని బాబును కొనియాడారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి మదనమోహన్ మెడికల్ సూపర్డెంట్ సురేష్ జనసేన మండల ఇన్చార్జి రూపేష్ సర్పంచ్ మనోహర కాంట్రాక్టర్ శివయ్య నాయుడు బిజెపి మండల అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి అనంత చంద్రశేఖర్ మాజీ ఎంపిటీసీ సుబ్బయ్య ఎర్ర నాయుడు సురేంద్ర నాయుడు మల్లికార్జున వెంకీ బాలాజీ డాక్టర్లు చక్రపాణి ముఖేష్ నవాజ్ గిరిబాబు దినేష్ కమలమ్మ శివ మంజులమ్మ అనసూయ లోకేశ్వరి భూలక్ష్మి హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల...
# పోలీస్ శాఖ దృష్టి ఎక్కడా...!

**పామిడి మార్చి 19 సూర్య న్యూస్** పామిడి పట్టణం చుట్టుపక్కల పల్లె గ్రామాల నుండి ఇతర గ్రామాలకు కూలీ పని కోసం కూలీలను తరలిస్తున్నటువంటి ఆటో మరియు



బొలెరోలో పరిమితికి మించిన దానికంటే ఎక్కువ మొత్తంలో కూలీలను తరలిస్తున్నారు. ఇది ఎక్కడో కాదు ప్రతిరోజు ఉదయాన్నే పామిడి నేషనల్ హైవే మీదుగా ఎద్దులపల్లి సర్కిల్ నుండి ఇతర గ్రామాలకు ఒక్క వాహనంలో దాదాపుగా 50- 60 మంది కూలీలను తరలిస్తూ తిరిగి సాయంకాలం యధావిధిగా ఇదే మార్గంలో ఇళ్లకు తరలిస్తున్నారు. పట్టణంలో ఆహా..... ఓహెూ.... అనేలా ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేసి సరిఅగు డాక్యుమెంట్స్ లేకపోతే చలానాలు వేసి తగు చర్యలు తీసుకుంటున్నారు కానీ ఇలాంటి వాటిపై దృష్టి పెట్టలేక పోతున్నారా అని పామిడి పట్టణ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు ఈ మధ్యకాలంలో కల్లూరు గ్రామ సమీపాన కూలీలను తరలిస్తున్నటువంటి ఒక బొలెరో బోల్తా పడిన దుర్ఘటన మనందరికీ తెలిసినదే ఇప్పటికైనా ఇలాంటి వాటిపై తగు చర్యలు తీసుకుంటారని పామిడి పట్టణ ప్రజల కోరడమైనది. 300 రూపాయల కూలీ కోసం ఆశపడి వెళుతున్నటువంటి కూలీల ప్రాణాల పట్ల అటు డ్రైవర్లు కానీ కూలీల మేస్త్రీలు గాని కూలీల ప్రాణాల పట్ల వ్యవహరిస్తున్నటువంటి నిర్లక్ష్యత ఎంతవరకు సమంజసం ఒక కుటుంబాన్ని పోషిస్తున్నటువంటి వారికి ఇలాంటి నిర్లక్ష్యత వల్ల ఏదేని జరగకూడనిది జరిగితే ఆ కుటుంబానికి దిక్కెవరు కూలీల ప్రాణాలను అడ్డుపెట్టుకొని మేస్త్రీలు సొమ్ము చేసుకుంటున్నారు వీటి పట్ల అధికారులు తగు చర్యలు తీసుకుంటారని పామిడి పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు.

## గ్రామానికి జాతీయస్థాయిలో
# అవార్డు రావడం అభినందనీయం

**మహానంది మార్చి 19సూర్య న్యూస్** గ్రామానికి జాతీయస్థాయిలో అవార్డు రావడం అభినందనీయం అని తిమ్మాపురం గ్రామ సర్పంచ్ పల్లె శ్రీలక్ష్మి అన్నారు. మహానంది



మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలు బుధవారం అవార్డులు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శనకు కృషి చేస్తున్నందుకు ప్రిన్సిపాల్ లక్ష్మణ్ రావు,ఉపాధ్యాయులు శైలజ,ఆసిఫా భాను,శ్రీకళను గ్రామం తరపున ఆమె ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వృక్షశాస్త్రం ఉపాధ్యాయులు శైలజ మాట్లాడుతూ జీవవైవిధ్య పరీక్షల్లో పర్యావరణం ఎంతో కీలకం అని అన్నారు. పర్యావరానికి హాని కలుగుతే ఆ ప్రభావం జీవుల మనవడపై ఎంతగానో ఉంటుందన్నారు. ప్రస్తుతం మానవ చర్యలు కారణంగా పర్యావరణం అనేక నష్టాలకు గురవుతుంది. దీన్ని అధిగమించేందుకు అంతర్జాతీయంగా అనేక దేశాలు వివిధ కార్యక్రమాల రూపొందించి, వాటి అమలుకు ప్రణాళిక రచించాయి. దీనికోసం భారతదేశం కూడా వివిధ చట్టాలను రూపొందించి అమలు చేస్తుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ పీర్ భాష, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నీలం వెంకటేశ్వర్లు, శరత్ కుమార్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల...
# సుదీర్ఘ పోరాటమే వర్గీకరణ

**పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**అంబరాన్నంటిన ఎమ్మార్పీఎస్ సంబరాలు**


**మణుగూరు మార్చి 19 సూర్య న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత అభినవ అంబెడ్కర్ మంద కృష్ణ మాదిగ 30



ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే నేడు వర్గీకరణ జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్ని వర్గాల ప్రజల ఆరాధ్య దైవం, 59 కులాల ఇలావేల్పు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మూడు దశాబ్దాల వర్గీకరణ పోరాటం విజయం సాధించిన సందర్భంగా ఈ విజయాన్ని మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిళ్ల వెంకటేశ్వర్లు, బోయిళ్ల నరసింహారావు, సిద్దేల హుస్సేన్, ఉసికల కొండయ్య, మంద కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని
# కలిసిన దిలీప్ రెడ్డి

**పామిడి మార్చి 19 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా అనంతపురం




జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దిలీప్ రెడ్డి కలిశారు అనంతరం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎక్కడ అధైర్య పడకండి రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చింది వచ్చిన తర్వాత మనపై ఎవరైతే కక్ష సాధింపులు చేస్తున్నారో అలాంటి వారిని ఎక్కడికి వెళ్లినా ప్రసక్తే లేదు అదేరా పడకండి అని భరోసా కల్పించారు.

## మానవ హక్కుల, సమాచార హక్కు సంఘ
# ఉమ్మడి తూ.గో. జిల్లా కన్వీనర్ బత్తిన

**జాస్మిన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గోకవరంలో చట్టాలపై అవగాహన**

**తూర్పుగోదావరి/ గోకవరం మార్చి 19 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రంలోని నేడు వివిధ చట్టాలపై అవగాహన కార్యక్రమం జాస్మిన్ స్వచ్ఛంద



సమాచార హక్కు చట్టం మరియు మానవ హక్కులపై అవగాహన ఆహ్వానము

సభా అధ్యక్షులు : శ్రీ బత్తిన వీర వెంకట రామకృష్ణ గారు, NGO.

ముఖ్య అతిథులు : శ్రీ డాక్టర్. బొడ్డపాటి దాస్ గారు,

శ్రీ డాక్టర్. బి.హెచ్. సుమిత్రానందన్ గారు

శ్రీ గౌ॥ డాక్టర్. టంగుటూరి శ్రీరామ్ గారు

శ్రీమతి కె. ఇందిరా గారు

శ్రీమతి జి. ప్రశాంతి గారు

శ్రీ ఎస్.ఎస్. ఎన్. మూర్తి గారు

శ్రీమతి కె.ఎస్.ఎన్. మల్లేశ్వరి గారు

మండల అధికారులు : శ్రీ ఎమ్. గోవిందు గారు, ఎంపిడీవో, గోకవరం.

శ్రీ ఎమ్. సాయిప్రసాద్ గారు, తహశీల్దారు, గోకవరం.

వేదిక : మండల మహిళా సమైఖ్య కార్యాలయం గోకవరం.

తేది : ది. 20-03-2025 గురువారం ఉదయం 11.00 గం॥ల నుండి

ఆహ్వానించువారు జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ రంపయర్రంపాలెం, గోకవరం మండలం.

సేవా సంస్థ పిలుపు మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంస్థ డైరెక్టర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమాచార హక్కు సంఘం మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి మానవ హక్కుల పౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాసు, సమాచార హక్కు సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి హెచ్ సుమిత్రానందన్, ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు మనవడు టంగుటూరి శ్రీరామ్, ఆంధ్ర ప్రదేశ్ సమాచార హక్కు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి ప్రశాంతి, మానవ హక్కుల ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె ఇందిరా, ఆంధ్రప్రదేశ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సలహా కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణమూర్తి (ఈనాడు )తదితర ప్రముఖులు మరియు ముఖ్యంగా గోకవరం మండలంలో ఉన్న వివిధ శాఖల ఉద్యోగులు ఈ సమావేశానికి హాజరు కానున్నారని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన తెలుసుకోవాలని అన్నారు.

# హిందీ పరీక్షకు 21 మంది గైర్హాజరు

**రుద్రవరం మార్చి 19 సూర్య న్యూస్** పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు బుధవారం జరిగిన హిందీ పరీక్షకు 21 మంది విద్యార్థులు గైర్హాజరు కావడం జరిగిందని మండల విద్యాధికారి వీర రాఘవయ్య తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని నరసాపురం మార్తోమ ఉన్నత పాఠశాలలో 18 మంది విద్యార్థులు, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు హిందీ పరీక్షకు గైర్హాజరు కావడం జరిగిందని ఆయన తెలిపారు.

## సంక్షేమ పథకాలల్లో మిని గోకులాలు
# రైతులకు దొరికిన ఆణిముత్యం

**ఎమ్మెల్యే పులివర్తి నాని కృషి అభినందనీయం - అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**కూటమి ప్రభుత్వంపై రైతన్నలు హర్షాతీరేఖాలు**

**చిన్నగొట్టిగల్లు మార్చి 19 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలల్లో మిని గోకులాలు రైతులకు ఒక ఆణి ముత్యం అని టిడిపి మండల అధ్యక్షుడు




బెల్లంకొండ మురళి అన్నారు. బుధవారం చిట్టెచెర్ల పంచాయతీ బోరెడ్డిగారి పల్లి లో రైతు రవి నిర్మించిన మిని గోకులన్ని ఎంపీడీఓ గిడ్డయ్య, అధ్యక్షుడు బెల్లం కొండ మురళి సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే పులివర్తి నాని రైతన్నలకు అందించిన మినీ గోకులాలు పశు సంరక్షణకు ఆదరణగా నిలవడమే కాకుండా, పాడి పరిశ్రమల అభివృద్ధి కోసం చేయూతనిచ్చేలా, గత ప్రభుత్వానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. పాడి పరిశ్రమల అభివృద్దే లక్ష్యంగా,ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక చొరవతో 200లకు పైగా మిని గోకులాలను అందించి రైతులు పట్ల తనకున్న చిత్తశుద్ధిని కనబరచడం అభినందనీయమన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతులకు మేలు జరిగేది కూటమి ప్రభుత్వంలో మాత్రమేనన్నారు. రైతు రవి వివరణ: పాల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న మాకు, పశువుల సంరక్షణకు షెడ్డు వేసుకోవడం గతంలో చాలా కష్టతరంగా ఉండేది. అయితే ప్రభుత్వం సాయం తో ఎమ్మెల్యే పులివర్తి నాని రైతులకు మినీ గోకులాలను ఇవ్వడం, పశువులను ఎండ,వాన, గాలికి కాపాడుకోవడమే కాకుండా వాటి నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలతో సేంద్రియ ఎరువులుగా వాడి అధిక పంటలను పండిస్తున్నాము. రైతులకు ఏదైనా మేలు జరుగుతుందంటే అది కేవలం నారా చంద్రబాబునాయుడు పాలనలో మాత్రమే. మా రైతు బాగోగులను చూసుకుంటున్న ఈ ప్రభుత్వానికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నాగచెంగమనాయుడు, మాజీ సర్పంచ్ సహదేవ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రత్న, చంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పదవుల పంపకంలో ఎస్సీ సామాజిక వర్గానికి...
# మొండి చేయి చూపిన కూటమి ప్రభుత్వం

**పదవులతో పనిలేదు ప్రజాసేవకే అంకితం పంతగాని...**

**రైల్వే కోడూరు మార్చి 19 సూర్య న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గంలో దళిత సామాజిక వర్గం నుండి2019 లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు పంతగాని నరసింహ ప్రసాద్ ఎన్నికలవేళ పలు పార్టీల నుండి పలువురు నేతలు ఆహ్వానించినప్పటికీ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని సుస్పాష్టం చేసి రైల్వే కోడూరు నియోజకవర్గంలో తనకంటూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల మధ్యలో సేవలందిస్తూ తనకంటూ నియోజకవర్గ వ్యాప్తంగా యువతను ఆకర్షించి ప్రత్యేక టీంను ఏర్పరచుకొని రైల్వే కోడూరులో తెలుగుదేశం పార్టీ గెలుపుకి పరోక్షంగా కృషిచేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు రైల్వే కోడూరు దళిత నాయకులు సామాజికవేత్త పంతగాని నరసింహ ప్రసాద్ పంతగాని నరసింహ ప్రసాద్ అభిమానులు కూటమి ప్రభుత్వం గెలుపు కోసం శ్రమించిన నాయకులలో ముఖ్య నేతగా ఉన్నారు కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల కాలం పూర్తి కావస్తున్న పంతగాని కష్టానికి ఫలితం దక్కక పోవడంపై సర్వత్ర పంతగాని రాజకీయ భవిష్యత్తు మరొకసారి నియోజకవర్గ వ్యాప్తంగా చర్చి నియాంశంగా మారింది ఇటీవల జాబుమేల కార్యక్రమం నిర్వహిస్తూ మరొకసారి యువత భవిత కుమార్గదర్శిగా యువత ప్రశంసలు అందుకుంటున్నారు రైల్వే కోడూరు నియోజకవర్గం లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పంతగాని రాజకీయ భవిష్యత్తుపై పంతగాని అభిమానులు పంతగాన నరసింహ ప్రసాద్ సేవలను ప్రభుత్వం గుర్తించి మీకు ఎటువంటి పదవి ఆశిస్తున్నారు మిమ్మల్ని నమ్ముకున్న మాకు ఏం చేయబోతున్నారు అని పలువురు యువత



ప్రశ్నించగా పదవులు వచ్చిన రాకున్నా ప్రజాసేవకే నా జీవితం అంకితం చేస్తానని సుస్పష్టం చేశారు తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని పార్టీ కోసం మమ్ములందరినీ పనిచేయవని చెప్పారు మాకు ఏం న్యాయం చేయబోతున్నారని రైల్వే కోడూరు యువత ప్రశ్నించగా ఉద్యోగ కల్పన దిశగా యువత కోసం పాటుబడతానని నా రాజకీయ భవిష్యత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల్లోనూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల్లో నువ్వు ఉందని పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి అధినాయకుల నిర్ణయం కోసం ఎదురుచూడడం తప్ప ఇప్పటికిప్పుడు పార్టీకి అధినాయకత్వానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకోబోమని సుస్వష్టం చేశారు త్వరలో జరగబోయే జాబ్ మేళా కార్యక్రమానికి యావత్తు యువత అంతా పాల్గొని నిరుద్యోగమే ప్రతి ఒక్కరు ఉద్యోగాలులో చేరి కుటుంబాలకు అండదండగా ఉండాలని రైల్వే కోడూరు యువతకు హితవు పలికారు ఏది ఏమైనప్పటికీ రైల్వేకోడూరు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పదవి రాకపోవడంతో రైల్వే కోడూర్ యువత దళిత నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు జాబ్ మేళా సుస్పష్టంగా కనిపించింది అధిష్టానం నిర్ణయం ఏంటో తెలుగుదేశం పార్టీలో దళిత సామాజిక వర్గం నుండి బలమైన కీలక నేతగా ఉన్న నరసింహ ప్రసాద్ రాజకీయ భవిష్యత్తు పై సర్వత్ర అభిమానులు వేచి చూస్తూ ఉండడం గమనార్హం తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఏం నిర్ణయం తీసుకోబోతున్నారు వేచి చూడాల్సిందే తాజాగా సామాజిక సేవలో భాగంగా మార్చి 20వ తేదీ జాబ్ మేళా కార్యక్రమాన్ని యువత అంతా సద్వినియోగం చేసుకోవాలని నరసింహ ప్రసాద్ కోరారు.

### విశ్రాంతి ఉద్యోగుల బృందనమునందు

## కంటి వైద్య శిబిరము

**దేవరపల్లి మార్చి 19సూర్య న్యూస్** మండల శాఖ బుధవారంనాడు రాజమండ్రి అకిరా హాస్పిటలచే కంటి వైద్య శిబిరం దేవరపల్లి విశ్రాంత ఉద్యోగులు భవనం నందు



నిర్వహించడం జరిగింది. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి సూర్యప్రకాశ రావు మాట్లాడుతూ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విశ్రాంత ఉద్యోగులు సౌకర్యార్థం కంటి , పంటి, గుండె సంబంధమైన, డయాబెటిస్ మరియు ఆర్థోపెడిక్ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చుచున్నది. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ట్రెజరీ ఆఫీసులో పరిష్కారం చేస్తున్నది. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలు ప్రభుత్వానికి నివేదించుచున్నది. విశ్రాంత ఉద్యోగులు అందరూ యూనియన్ సేవలను వినియోగించు కోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. మండల అధ్యక్షులు పప్పు వెంకట రామారావు మాట్లాడుతూ అందరూ కంటి పరీక్షలు చేయించుకుని అవసరమైతే ఆపరేషన్ ఆరోగ్యశ్రీ కార్డు పై ఉచితంగా చేయించుకోవచ్చు అన్నారు. ఈ వైద్య శిబిరానికి అకిరా ఆస్పత్రి నుంచి డాక్టర్ ఏ రమేష్ పిఆర్వో కె నారాయణ రావు టెక్నీషియన్ పి సురేష్ హాజరై వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల కోశాధికారి గద్దె కృష్ణారావు ఈ శిబిర నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కేసీరాజు సీతారామయ్య, సయ్యద్ అలీ సాహెబ్, ఎలమాటి సత్యనారాయణ, ఆచంట జగన్నాథరావు మరియు అలీస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

## తెదేపా గ్రీవెన్స్

**- నియోజకవర్గ తెదేపా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్**

**ఆలూరు (రూరల్) మార్చి 19 సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గల ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా



బుధవారం నాడు గ్రీవెన్స్ ను ఏర్పాటు చేసిందని నియోజకవర్గ తెదేపా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఆలూరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ నందు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పట్టణంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేయటం పలు గ్రామాల ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినటానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెదేపా యువ నాయకుడు గిరిమలేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ప్రజల నుంచి తమకు అందిన వినతులను ఆయన స్వీకరించారు. ప్రతి బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అండ్ మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగానే ఎల్లార్తి తెదేపా నాయకుడు మహేష్ తదితరులు గ్రామంలో నెలకొన్న సమస్యలపై యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు బివిజి టీం సభ్యులు నరసప్ప, సూరి ,వన్నూర్ వలి,రాము తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ప్రశాంతంగా జరిగిన 10 పరీక్షలు

**తెలుగు/హిందీ పరీక్షలను రాసిన 10వ తరగతి విద్యార్థులు**

**హొళగుంద మార్చి 19 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 సెంటర్లలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో రెండవ రోజు హిందీ తెలుగు సబ్జెక్టులలో విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాశారని మండల విద్యాధికారి 1,2 లు జగన్నాథం ,సత్యనారాయణ లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ సెంటర్ నందు మొత్తం 161 మంది విద్యార్థులకు గాను 4 విద్యార్థులు గైర్హాజరు కాగా 157 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి సెంటర్ నందు 159 మంది విద్యార్థులకు గాను 2 గైర్హాజరు కాగా 157 మంది విద్యార్థులు, కేజీబీవీ పాఠశాల లో మొత్తం 131 విద్యార్థులకు గాను 2 విద్యార్థులు గైర్హాజరుకాగా 129 మంది విద్యార్థులు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు మొత్తం 100 మంది విద్యార్థులకు గాను ముగ్గురు గైర్హాజరు కాగా 97 మంది విద్యార్థులు, అలాగే నాలుగు సెంటర్ల నందు మొత్తం మీద 551 విద్యార్థులకు గాను 11 మంది విద్యార్థులు గైర్హాజరై 540 మంది విద్యార్థులు పరీక్షలను రాసినట్లు తెలిపారు. వికలాంగ విద్యార్థులకు సైతం ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తూ ఎండ తీవ్రతను తట్టుకునేందుకు అలాగే ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి తరపున విద్యార్థులకు ప్రాథమిక చికిత్స నిమిత్తం వైద్య సిబ్బందిని సైతం ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. సెంటర్లలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బాల నరసింహులు పోలీసులు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను ఏర్పాటు చేసి గట్టి బందోబస్తును సైతం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలు త్వరతగతిన పరిస్కరిస్తాం .. చైర్పర్సన్

**హిందూపురంమార్చి 19సూర్య న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల తో స్థానిక ఎంఎల్ఏ కార్యాలయం నందు బుధవారం



గ్రీవెన్స్ డే (ఫిర్యాదుల స్వీకరణ ) కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను వినతలను మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖల అధికారులతో పాటు విద్యుత్ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలు త్రాగునీరు, మురికి కాలువలు, రోడ్లు, లైటింగ్ పెన్షన్లు ఇళ్ల స్థలాలు వంటివి అనేక ఇతర సమస్యల గురించి 43 అర్జీల అందా యని, వివిధ అసోసియేషన్ల వారు తమ సమస్యలను కూడా తెలియజేయడం జరిగిందన్నారు. త్వరలోనే వాటిని ప్రాధాన్యపరం గా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్ర్యమంలో కౌన్సిలర్లు పార్టీ నాయకులు, ఫిర్యాదుదారులు, తదితరులు పాల్గొన్నారు.

### మంచాల గ్రామంలో కూరగాయల వ్యాపారస్తులకు

## దుకాణాల సముదాయం నిర్మించాలి

**ఏఐ వైఎఫ్ మండల అధ్యక్షుడు కె.చిన్న, మండల కార్యదర్శి ఎం.రాజు ల డిమాండ్**

**మంత్రాలయం మార్చి 19 సూర్య న్యూస్** మండల పరిధిలోని మంచాల గ్రామం పాత ఊరు సంత మార్కెట్లో కూరగాయల వ్యాపారస్తులకు దుకాణాలు ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే. చిన్న మండల కార్యదర్శి ఎం. రాజులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచాల గ్రామంలో వారంలో ప్రతి గురువారం ఇక్కడ వారపు సంత జరుగుతుంది ఇక్కడ జరిగే సంతలో ప్రజలకు వారి జీవన విధానానికి సరిపోయే కూరగాయలు ఇతర వస్తువుల వ్యాపారం చేసుకోవడానికి సరైన దుకాణాల సముదాయము లేదని దాని కారణంగానే ఇక్కడ వర్షాకాలంలో తీవ్ర అవస్థలు చెందుతూ వ్యాపారాలు చేసుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రాలయం గ్రామ పంచాయతీకి ప్రతి సంవత్సరం టెండర్



రూపంలో లక్షల్లో ఆదాయం వస్తూ ఉంటుంది. ఈ ఆదాయాన్ని దుకాణ సముదాయాలకు వినియోగించాలని అదేవిధంగా అక్కడ కనీస సౌకర్యాలు అయినటువంటి మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించాలని మంత్రాలయం మండల తహసీల్దార్ కు, గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే. చిన్న, మండల కార్యదర్శి ఎం. రాజు , పట్టణ నాయకులు జి. మోహన్ ,డి .ఫణీంద్ర ,ఎం.విజయ్ ల ఆధ్వర్యంలో వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షలు ఇస్తాం: జాయింట్ కమిషనర్ ఆర్. జె. సి**

**మహానంది మార్చి 19 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రం సమీపంలోని నాగనంది సదనం వసతి గదులు కూల్చివేత ఘటనలో ఇద్దరు కూలీలు మృతి చెందిన బాధిత






కుటుంబాలకు అండగా ఉంటామని ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. బుధవారం నాగనంది సదనంలో కూల్చుతున్న పనులను పరిశీలించారు. అనంతరం దేవస్థానంలోని ఈ వో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి దేవస్థానం తరపున లక్ష రూపాయలు, కాంట్రాక్ట్ తరఫున లక్ష, రెండు లక్షలు వారి కుటుంబ సభ్యుల పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేపిస్తామన్నారు. జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. అలాగే టిడిపి నాయకులు సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, నాగభూపాల్ రెడ్డి, మల్లికార్జున, టిడిపి కార్యకర్తలు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని జాయింట్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.

### మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన

## మండల కన్వీనర్ గజేంద్ర, వైసిపి నాయకులు







**సోమందేపల్లి మార్చి 19 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వీ ఉషశ్రీ చరణ్ తో పాటు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జగన్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించి సోమందేపల్లి మండలం ప్రజా సమస్యలపై మాజీ సీఎం జగన్ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. జగన్ రెడ్డిని కలిసిన వారిలో సోమందేపల్లి మండల కన్వీనర్ గజేంద్ర, గుడిపల్లి కళ్యాణ్,ఎంపీటీసీ సాయిరాం, వార్డు మెంబర్ మురళి,బూత్ కమిటీ అధ్యక్షులు గుళూరు రమేష్, దేవాంగం ప్రసాద్,కురుబ రామాంజనేయులు, కురుబ కిష్టా, సూర్య ప్రతాపరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### దొంగతనాలు జరగకుండా...

## తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**వేసవికాలం దొంగతనాలు ఎక్కువగా జరుగుతాయి**

**దూరప్రాంతాలకు వెళ్లేవాళ్లు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో సమాచారం ఇవ్వండి**

**విలువైన ఆభరణాలు నగదును లాకర్లో దాచి పెట్టండి**

**కావలి మార్చి 19 సూర్య న్యూస్** మీరు ఊర్లకు వెళుతున్న సమాచారాన్ని మీ ఇంట్లో పనిచేసే వ్యక్తులకు కూడా సమాచారాన్ని ఇవ్వవద్దు కావలి డి.ఎస్.పి శ్రీధర్ అన్నారు బుధవారం కావలి పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి కాలం వచ్చిందంటే దొంగలకు ఒక అడ్డాగా మారుతుందని విద్యార్థులు పరీక్షలు పూర్తిచేసుకుని



దూరప్రాంతాలకు బంధువులు ఇళ్లకు వెళ్లేందుకు కుటుంబ సభ్యులు ఈ వేసవికాలంలో తయారవుతుంటారని అలాంటి వాళ్ళు దూర ప్రాంతాల కి వెళ్లేవాళ్లు స్థానిక పోలీస్ స్టేషన్లో మీ సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు తద్వారా మీ ఇంటిని మోనిటరింగ్ చేసుకుంటూ అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలు జరగకుండా అరికట్టేందుకు దోహదపడుతుందని చెప్పారు.. అలాగే చుట్టుపక్కల ఎవరైనా అనుమానాస్పదంగా కనపడిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.. విలువైన ఆభరణాలు నగదు ఏమైనా ఉంటే సీక్రెట్ లోకల్ లో దాచి పెట్టుకోవాలని ఆయన సూచించారు.. దొంగలు కొత్త కొత్త పద్ధతులు వాడుతూ ఉంటారు అని టెక్నాలజీని వాడుతూ ఉంటారని అలాంటి వారి పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మన వస్తువులు మనమే కాపాడుకోవాలి అని ఆయన తెలిపారు.

### కూటమి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను అర్హులు

## సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు**

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 19సూర్య న్యూస్:** తమ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఒక ప్రకటనలో కోరారు. స్వయం ఉపాధి అవకాశాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దానిలో భాగంగా.. వెనుకబడిన వర్గాల నుంచి ఉపాధి పథకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందన్నారు. అర్హులకు రాయితీపై రుణాలు ఇచ్చి ప్రోత్సహించనుందన్నారు. బీసీ, ఈబీసీ, కమ్మ, కాపు, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, బలిజ, తెలగ, ఒంటరి వర్గాలకు సంబంధించిన వారికి.. సబ్సిడీ



రుణాలు మంజూరు చేయనుందన్నారు. ఆహ్వానిస్తోంది. వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్లు, పరిశ్రమలు, చిన్న తరహా వ్యాపారం, సేవలు, రవాణా విభాగం వాటికి సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తారని, ఈ ఏడాదికి స్వయం ఉపాధి సబ్సిడీ రుణాల పథకం కింద బీసీలకు 1,30,000 మందికి, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 59 వేల మందికి రుణాలు మంజూరు చేస్తారని, బీసీ వర్గాలకు రూ. 896 కోట్లు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రూ. 384 కోట్ల బడ్జెట్ను కేటాయించిందని వివరించారు. ఆయా వర్గాల వారు ఈ నెల 22వ తేదీలోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆదిరెడ్డి అప్పారావు సూచించారు.

### ట్రాఫిక్ పోలీసుల కష్టాలు

## విధి విధానాలుపై ప్రత్యేక కథనం

**పులివెందుల మార్చి 19 సూర్య న్యూస్:** వేసవిలో ఎండలు దంచికోడుతున్నాయి మార్చి, ఎప్రిల్, మే, నేలలో 40"నుంచి 43డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో వేడికి జనాలు బయటి రావాలంటేనే భయపడుతున్నారు, ఎండ తీవ్రతలకు తోడు వడగాల్పులు, ఉక్కపోత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇక వీరి పరిస్థితి ఇలా ఉంటే ట్రాఫిక్ పోలీసుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది, పులివెందులలో ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడానికి నానా తంటాలు పడుతున్నారు. ఎండలో ట్రాఫిక్ జామ్ అయినప్పుడు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పది నిమిషాలు ఎండలో ఉంటేనే మనం నీడను వెతుక్కుంటాం. ట్రాఫిక్ పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండకు ఎండుతూ డ్యూటీలు, చేస్తున్నారు రోజురోజుకి ఉష్టోగ్రతలు, పెరుగుతుండటంతో ఎండలు మండిపోతు న్నాయి. ట్రాఫిక్ పోలీసులు ఎండ వేడిని తట్టుకుంటు ట్రాఫిక్ జంక్షన్ల దగ్గర, సిగ్నల్స్ దగ్గర ట్రాఫిక్ జామ్ కాకుండా డ్యూటిలు చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు పోల్యూషన్ తో పాటు తీవ్ర ఎండలో డ్యూటిలు చేయడంతో వారి ఆరోగ్యాలు తొందరగా దెబ్బతింటున్నాయి. ఎండలో ట్రాఫిక్ సిగ్నల్స్, దగ్గర నిలువ నీడలేని ప్రదేశాల్లో డ్యూటిలు చేస్తూ ఎండ వెడిమికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.



ట్రాఫిక్ పోలీసులకు ఉదయం 8గం"నుంచి, మధ్యాహ్నం 12గ0"వరకు తిరిగి సాయంత్రం 4గం" నుండి రాత్రి 8గంటల, వరకు రెండు షిఫ్ట్ లలో డ్యూటిలు చేస్తున్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉన్నాయని,ఎండ నుంచి తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా పనిచేస్తున్నారు. ఉదయం, సాయంత్రం పూటనే ఎక్కువగా ట్రాఫిక్ జామ్ అవుతుంది ట్రాఫిక్ పోలీసులు వారికి ఏటువంటి రక్షణ లేదు వేడితో ఎంతో ఇబ్బందులున్నా డ్యూటి కోసం ఎండలు సైతం లెక్క చేయకుండా పోలీసులు. ఎండలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ ను క్లీయర్ చేస్తున్నారు, వడగాల్పులు, ఎండ వెడికి తమ ఆరోగ్యాలు క్షీణించినా ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తున్నామన్నారు. ఎండలో 10 నిమిషాలు నిలబడలేని పరిస్థితి కనబడుతుంది అలాంటి పరిస్థితిలో ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే అంటున్నారు. పబ్లిక్ ముఖ్యంగా రాజకీయ నేతలు ఇటు అధికార పక్షం గాని అటు ప్రతిపక్ష నేతలు కానీ ఏ బందోబస్తు అయినా కూడా, ముందుగా ట్రాఫిక్ పోలీసులను వాడుకోవడం చాలా బాధాకరమైన విషయం, అయినప్పటికీ కూడా వారి విధులను తూచా చెప్పకుండా ఎంత కష్టమైనా ప్రజల కోసం సమాజ శ్రేయసు కోసం నిరంతరం శ్రమిస్తున్న ట్రాఫిక్ పోలీసులు.

సూర్య



### తెలంగాణ ఉద్యమకారులకు

## తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

**తెలంగాణ ప్రజా కళాకారుడు సిద్దెల హుస్సేన్ డిమాండ్.**

**పినపాక మార్చి 18 సూర్య న్యూస్** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువకులకు సంపూర్ణ ఉపాధిని కల్పించే "



రాజీవ్ యువ వికాస పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, తెలంగాణ ప్రజా కళాకారుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సిద్దెల హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ, మలిదశలో ఉద్యమకారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, ఇప్పటికీ నిరుద్యోగులుగానే ఉన్నారని, గత ప్రభుత్వం ఉద్యమకారులకు ఎటువంటి ఉపాధి అవకాశాలను కల్పించలేదని, పోలీస్ కేసులే మిగిలాయని అన్నారు, కోటి ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డి సర్కార్ ని, తెలంగాణ ప్రజలు భుజాన వేసుకుని అధికారంలో కూర్చుండబెట్టారు, అందులో తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు, అమరవీరుల కుటుంబాలు కీలక పాత్ర పోషించాయన్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమకారుల కోసం, వారి సంక్షేమం కోసం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి రెండు వందల యాభై గజాల ఇంటి స్థలం కేటాయించాలని, యువత ఉపాధికి పెద్ద పీట వేసే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా, ఉద్యమకారులకు యూనిట్లు కేటాయించాలన్నారు. తద్వారా తెలంగాణలోని ఉద్యమకారులకు కొంతమేర ఉపాధి అవకాశాలు కల్పించినట్లు ఉంటుందని కోరారు.

## ఈకేవైసి ఖచ్చితంగా చేసుకోవాలి-తాహాశిల్దార్

**చౌడేపల్లి మార్చి 19 సూర్య న్యూస్:** ప్రభుత్వం ద్వారా ప్రజలకు వచ్చు నిత్యవసర సరుకులు,సంక్షేమ పథకాలు లబ్ధిపొందాలంటే ఖచ్చితంగా తమ రేషన్ కార్డులో గల



సభ్యులు అందరూ ఈకేవైసి చేసుకోవాలని తాహాశిల్దార్ హనుమంతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో గల పౌర సరఫరా కేంద్రాలలో రేషన్ కార్డులో గల ప్రతి ఒక్కరూ ఈకేవైసి చేయించుకోవాలని,మండలం మొత్తం పైన 40336 మంది గలరని,అందులో 35393 మంది ఈకేవైసి పూర్తి చేశారని,ఇంకనూ 4943 మంది ఈకేవైసి చేయలేదని,వీళ్ళందరూ మీ పౌరసరఫరా దుకాణం లో ఈనెల 24 తేది లోగా ఈకేవైసి చేయించుకోవాలని,అట్లు చేయించుకోకపోతే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు ఇబ్బందిగా ఉంటుందని,కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పకుండా చివరి తేదినాటికి ఈకేవైసి చేసుకోవాలని తాహాశిల్దార్ హనుమంతు తెలియజేశారు.

### వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది

## కార్యక్రమం వ్యవసాయ అధికారిని కె మీనా

**చింతలపూడి మార్చి 19 సూర్య న్యూస్** ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిదిలోని ఏరువాక కేంద్రం, ఏలూరు సమన్వయ కర్త డా. కె. ఫణి



కుమార్ మరియు శాస్త్రవేత్త (విస్తరణ) ఎన్. నాగేంద్ర బాబు ఈరోజు చింతలపూడి మండలంలోని వెంకటాద్రిగూడెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని కె.మీనా ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమన్వయ కర్త డా. కె. ఫణి కుమార్, వరి, మొక్కజొన్న మరియు ఆయిల్ పామ్ పంటలలో వివిధ పురుగులు మరియు తెగుళ్ల గురించిన రైతుల సందేహాలను నివృత్తి చేశారు. తదుపరి ఎన్. నాగేంద్ర బాబు, శాస్త్రవేత్త వరిని నేరుగా వెదజల్లే పద్ధతి సాగు విధానాన్ని వివరించి అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారిని కె. మీనా మాట్లాడుతు ప్రతీ రైతు కూడా రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని అలాగే ఖర్చు తగ్గించుకునే విధంగా రైతులు వ్యవసాయం చేయాలని ప్రభుత్వం అందించే పథకాలను సరైన విధంగా ఉపయోగించుకుని అధిక లాభాలు పొందాలని సూచించారు.అలాగే రేచర్ల గ్రామంలో ఏరువాక కేంద్రం ఏలూరు వారు వేరుశనగలో కొత్త రకం టీసీజీఎస్ 1694 పై నిర్వహిస్తున్న క్షేత్ర పరిశీలన క్షేత్రాన్ని సందర్శించి కొత్త రకం యొక్క గుణగణాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాద్రిగూడెం రైతు సేవా కేంద్రం సిబ్బంది అజయ్, రేచర్ల రైతు సేవా కేంద్రం సిబ్బంది చిన్నా, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

### ఉరుకుంద లో ఆర్ టి సి బస్టాండ్ లోపలికి..

## బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

**కౌతాళం మార్చి 19 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఉరుకుంద గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం ఉన్నది. ఈ దేవాలయానికి మూడు,




నాలుగు రాష్ట్రాల నుంచి భక్తాదులు దేవస్థానమునకు వస్తున్నారు. భక్తాదులను దృష్టిలో ఉంచుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానము దగ్గర కొన్ని లక్షల పెట్టి ఆర్టిసి బస్టాండ్ నిర్మించినారు .ఇది ఎవరి కోసమని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య ప్రశ్నించారు.కుంభమేళ సందర్భంగా ఆర్ టి సి బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి అంగళ్ళు అన్ని ఖాళీ చేయించారు ఇప్పుడైనా ఆర్టీసీ అధికారులు మరియు దేవస్థానం అధికారులు వెంటనే స్పందించి ఆర్ టి సి బస్టాండ్ఆవరణంలోవేసినటువంటి మట్టిని లెవెల్ చేసి బస్టాండ్ ను వినియోగించుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. ఆదోని నుంచి వస్తున్న బస్సులన్నీ దేవస్థానం ముఖద్వారం దగ్గరే తిప్పుకొని పోతున్నారు మరియు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ దగ్గర కొన్ని బస్సులు ప్రయాణికులను ఎక్కించుకొని పోతున్నారు. ప్రయాణికులు బస్సులు లేట్ అయితే కూర్చోవడానికి చాలా అవస్థలు పడుతున్నారు .ఆర్టీసీ బస్టాండు చాలా విశాలంగా ఎంతమంది వచ్చినా కూర్చోవడానికి ఎటువంటి ఇబ్బంది లేదు .కనుక ప్రతి బస్సు కూడా బస్టాండ్లో ఆగి ప్రయాణికులనుఎక్కించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కె మల్లయ్య, మండల కన్వీనర్ బి ఈరన్న, హనుమంతు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# మాలేపాటి సుబ్బానాయుడు బ్లాక్ మెయిల్ నాయకుడు...!


**ప్రతి కాంట్రాక్ట్ పనుల్లో 30 శాతం వాటా ఇవ్వాలి...!...కృష్ణారెడ్డికి సీటు ఇవ్వడం ఇష్టం లేక పసుపులేటి భార్యతో మంతనాలు..?**

**ఎన్నికలకు ముందు నేటి ఎమ్మెల్యే తో బేరసారాలు...?...40 సం రాజకీయ చరిత్ర అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు..?**

**పద్ధతి మార్చుకోకపోతే పమిడి అంటే ఏంటో చూపిస్తా...!...తీవ్ర ఆరోపణలు చేసిన దగదర్తి మండల నాయకుడు పామిడి రవికుమార్....**

**నెల్లూరు బ్యూరో మార్చి 19 సూర్య న్యూస్** ప్రతి కాంట్రాక్ట్ పనుల్లో 30% నాకు ఇవ్వాలి.మాలేపాటి సుబ్బానాయుడు ఒక బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తారంటూ దగదర్తి మండల నాయకుడు పమిడి రవికుమార్ చౌదరి ఆరోపణ చేశారు. సోమవారం దగదత్తి మండలంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలే పార్టీ సుబ్బానాయుడు గత సోమవారం డిఎం ఛానల్ గురించి మాట్లాడుతూ వైసీపీ నాయకులతో కలిసి దగదర్తి మండల టిడిపి నాయకులు మండలాన్ని అభివృద్ధి జరగకుండా అడ్డుకుంటున్నారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ఖండిస్తూ మంగళవారం దగదర్తి మండల నాయకుడు పమిడి రవికుమార్ చౌదరి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 33 వేల మెజారిటీతో గెలిచిన కావ్య కృష్ణారెడ్డి వైసీపీ నాయకులతో కలిసి పని చేసేది లేదని తెగేసి చెప్పారు. అయితే ఈ విషయమై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకుడు మాలేపాటి సుబ్బానాయుడు దగదర్తి మండలంలో వైసిపి నాయకులతో కలిసి మండల అభివృద్ధికి అడ్డుకుంటున్నారని ఒక ఆరోపణ చేశారు.ఈ ఆరోపణ తిప్పికొడుతూ 33 వేల ఓట్లు మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎట్టి పరిస్థితుల్లో కూడా వైసిపి వాళ్లతో కలిసి పని చేసే ప్రసక్తే లేదని జనరల్ బాడీ మీటింగ్ లోనే తేల్చి చెప్పారని గుర్తు చేశారు.. అయితే ఇది ఇలా ఉండగా మాలే పార్టీ సుబ్బానాయుడు పై పమిడి రవికుమార్ చౌదరి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు..సుబ్బా నాయుడు 40 సంవత్సరాలు రాజకీయం చేశారు అని చెప్పుకుంటున్నారు కదా.. మరి తన హయాంలో మండల లీడర్ ని గాని రాజకీయ నాయకున్ని గాని బాగుపడిన సందర్భాలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. లక్ష రూపాయల నుండి కోట్ల రూపాయల వరకు ఎన్ని కోట్ల వరకు కాంట్రాక్ట్ పనులు వచ్చిన సుబ్బానాయుడు కుటుంబం తప్ప ఊరు బాగుపడలేదని చెప్పారు.ఎయిర్ పోర్ట్ భూములు సంబంధించి 2014 లో అక్రమంగా సంపాదించుకున్నారని 30% కమిషన్ తీసుకున్న మాట వాస్తవం కాదా.ఎస్సీ ఎస్టీ లీడర్ల కాడ లాండ్ అక్యుజేషన్ 30% తనకు ఇవ్వాలని డిమాండ్





చేయలేదా..?ఎమ్మెల్యే కృష్ణారెడ్డిని పదేపదే విమర్శించే హక్కు నీకు ఎవరు ఇచ్చారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తో నీకు ఏదైనా విభేదం ఉంటే మీరు కూర్చొని మాట్లాడుకోవాలి కానీ ప్రతి ఒక్క విషయంలో వైసిపి వాళ్లకు టిడిపి వాళ్లకు ముడిపెట్టి ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. 40 సంవత్సరాల రాజకీయం చరిత్ర అని చెప్పుకొని తిరుగుతున్న మీకు రాజకీయం పట్ల ఏం అవగాహన ఉందో అర్థమవుతుందని అన్నారు. తన హయాంలో 40 లక్షలు కాంట్రాక్ట్ పనులు చేస్తే శిలాఫలకాలు పగలగొట్టిన వ్యక్తివి నువ్వు కాదా అంటూ ప్రశ్నించారు. అదేమంటే పరుష పదజాలతో మాట్లాడుతున్నవు ఈ భాషను మార్చుకోకపోతే తను కూడా పద్ధతి తప్పల్సి వస్తుందని హెచ్చరించారు.మండలంలోని ప్రతి అధికారిని వాడు వీడు అంటూ మాట్లాడుతూ అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.. ఎమ్మెల్యే దగదత్తి మండలంలో అభివృద్ధి చేయడం నీకు ఇష్టం లేదా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి మంచి పేరు రావడం నీకు ఇష్టం లేదా అంటూ ప్రశ్నించారు. పమిడి గాడు పగలగొట్టాడు అంటే ఆ భాష మాట్లాడటం ఏంటి అంటూ నేను భాష మాట్లాడటం తప్పితే పద్ధతి వేరుగా ఉంటుందని మండిపడ్డాడు.. పమిడి ఏమైనా నీ బర్లు కాడ కాపలా కాసే వాడా అంటూ ప్రశ్నించారు..మీతో తాడోపేడో తెలుసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను అంటూ సవాల్ విసిరారు. కాంట్రాక్టర్ల వద్ద తనకు కమిషన్ కావాలని బెదిరించిన మాట వాస్తవం కాద అని చెప్పాలన్నారు. 40 సంవత్సరాల రాజకీయంలో ఉంటూ ఒక్క దగదర్తి మండలంలోని 20 పంచాయితీలు ఉన్నాయి..20 పంచాయతీ నాయకుల కష్టాన్ని కావ్య కృష్ణ రెడ్డి వద్ద అమ్ముకున్న మాట వాస్తవ కాదా..14 77 లక్షలు వర్కులు చేశారని ఆ డబ్బులు ఇస్తే తప్ప జండా కట్టేవాడు ఎవరూ లేరని అలా కాదని ఎవరైనా జెండా కడితే ఇరగదీస్తానని పమిడి రవికుమార్ చౌదరితో చెప్పినట్లు ఆయన ఆరోపణ చేశారు.చంద్రబాబు నాయుడు మీకు ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దని చెబితే రాత్రి ఒంటి గంట సమయం కృష్ణారెడ్డి ని బతిమిలాడుకొని రాత్రి ఒంటిగంట సమయంలో మూడు కోట్ల రూపాయల నీకు డబ్బులు ఇప్పించిన సంగతి మర్చిపోయావా అని గుర్తు చేశారు.తర్వాత ప్రచారం చేయమంటే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దగ్గరికి వెళ్లి 1.40 లక్షలు తీసుకున్న మాట వాస్తవం కాదా అని నిలదీశారు. అలాగే మూడు కోట్ల రూపాయలు తీసుకున్న తర్వాత ప్రచారం చేయమని దగదర్తి మండలంలో అడగగా నాకు 25 లక్షల రూపాయలు బండ్లకు తిరిగే ఆయిల్ ఖర్చులు ఇస్తేనే ప్రచారం చేస్తానని చెప్పిన మాట వాస్తవ కాదా అని ఆరోపణ చేశారు .ఇలా అనేక బ్లాక్ మెయిల్ చేస్తూ 40 ఏళ్ల అని చెప్పుకున్నా నీకు సిగ్గు ఉందా అంటూ ప్రశ్నించారు.. అయితే కావ్యకృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా ప్రకటించిన అనంతరం పసుపులేటి సుధాకర్ భార్య కారులో ఎక్కి ఎయిర్ పోర్ట్ కి వెళ్లి ఆమె రిసీవ్ చేసుకొని ఆమెతో మంత్రాలు పెట్టిన మాట వాస్తవం కాదా అని ఆరోపణ చేశారు. తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు..ఇకనైనా పద్ధతి మార్చుకొని మసులుకుంటే అందరికీ బాగుంటుందని లేకుంటే తను ఎంత దూరమైనా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని హెచ్చరించారు. డిఆర్ ఛానల్ 30 కోట్లతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అభివృద్ధి చేస్తున్నారని అలాగే డిఎం ఛానల్ 30 కోట్లు దగదర్తి బుచ్చి రోడ్డు 20 కోట్లు ఊసగుంటపాడు వెలుపోడు వద్ద 15 కోట్లు రోడ్లు 5 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు జలజీవన్ మిషన్ 11 ద్వారా ఐదు కోట్ల రూపాయలతో దగదర్తి మండలాన్ని అత్యంత సుందరవదంగా తీర్చిదిద్దుతున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు.

### బాపురం కాలువలో ప్రమాదవశాత్తు కాలుజారి మరణించిన

## శ్రీదేవికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలి

**- ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**ఆలూరు (రూరల్) మార్చి 19 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మలగవల్లి గ్రామానికి చెందిన దినసరి కూలీ శ్రీదేవి కూలీ పనులకు వేరే గ్రామాలకు వెళ్లి అక్కడ బాపురం



కాలువ వద్ద నీరు తాగడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి మృతి చెందటం బాధాకరమైన విషయమని ఆమె మృత దేహాన్ని పరామర్శిస్తూ ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బి విరుపాక్షి ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆసుపత్రిలో మృతి చెందిన శ్రీదేవి భౌతికకాయానికి నివాళులర్పించి ప్రభుత్వం శ్రీదేవి కుటుంబానికి భరోసాను కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఆమెకు 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన శ్రీదేవి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలనీ, అలాగే నియోజకవర్గంలోని పలు మండలాల గ్రామాల్లోనూ ప్రజలు ఉపాధి పనులు లేక వలస వెళుతున్నారని అలాంటివారికి కూటమి ప్రభుత్వం సొంత గ్రామంలోనే ఉపాధిని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం శ్రీదేవి కుటుంబానికి నష్టపరిహారాన్ని చెల్లించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ మల్లికార్జున ఎంపీపీ వైస్ ఎంపీపీ కో కన్వీనర్ వీరేష్ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అనుబంధ సభ్యులు వైకాపా నాయకులు, కార్యకర్తలు బివిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### సునీత విలియమ్స్ ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్

## అంతరిక్షంలో మిషన్

**చింతలపూడి మార్చి 19 సూర్య న్యూస్** స్థానిక చింతలపూడిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో భౌతిక శాఖ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యుల కోసం ప్రఖ్యాత వ్యోమగామి సునితా విలియమ్స్ ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐ ఎస్ ఎస్) లో అంతరిక్షంలో తొమ్మిది నెలల తొమ్మిది నెలల మిషన్ తర్వాత భూమికి తిరిగి రావడం యొక్క శక్తివంతమైన చిత్రం మరియు వీడియో ఫుటేజీని మరియు ఐ ఎస్ ఎస్, లో




విలియమ్స్ గడిపిన సమయంలో చిత్రీకరించిన వీడియోలను, శాస్త్రీయ పరిశోధనలు మరియు అంతరిక్షంలో ప్రయోగాలు చేస్తున్నప్పుడు ఆమె ఎదుర్కొన్న సవాళ్లను ప్రొజెక్టర్ సహాయంతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు జి. జీవన్ మౌనిక మాట్లాడుతూ ఈ ప్రదర్శన అంతరిక్ష అన్వేషణ గురించి అవగాహన వ్యాప్తి చేయడం మరియు కళాశాల విద్యార్థుల యొక్క యువ మనస్సులను ప్రేరేపించడం, తరగతి గదిలోకి అత్యాధునిక శాస్త్రీయ పురోగతులు మరియు విజయాలను తీసుకురావడానికి దోహదపడుతుందని అభివర్ణించారు . మరియు విలియమ్స్ యొక్క ప్రయాణం గురించి వివరణాత్మకంగా వివరించారు. చరిత్రలో అత్యంత నిష్ణాతులైన మహిళా వ్యోమగాములలో ఒకరిగా ఆమె పాత్రను పోషించారని కొనియాడారు . సునీత విలియమ్స్ వంటి వ్యోమగాముల యొక్క అద్భుతమైన విజయాలను ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లో భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆలోచన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాణ్యమైన విద్యను అందించడానికి మరియు విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహించే అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి కట్టుబడి ఉందని, అలాగే కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం విద్యార్థుల శాస్త్రీయ జ్ఞానం మరియు నైపుణ్యాలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వివిధ విభాగ అధ్యాపకులు ఖగోళ శాస్త్రంలో ఇటువంటి సాహసపేతమైన ప్రయోగాలు నిర్వహిస్తున్న నాసా ను అభినందిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

# ప్రజాప్రతినిధుల వినతులపై చిన్నచూపేలా

**అసెంబ్లీలో వైద్య ఆరోగ్యశాఖను నిలదీసిన ప్రభుత్వ విప్ కాలవ**

**రాయదుర్గం మార్చి 19 సూర్య న్యూస్** వెనుకపడ్డ ప్రాంతాల సమస్యలపై ప్రజాప్రతినిధులు సమర్పించే వినతులపై చిన్నచూపు సరికాదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హితవు పలికారు. అసెంబ్లీలో బుధవారం ఆయన రాయదుర్గం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు, మౌలిక వసతుల కల్పనపై సంబంధిత యంత్రాంగం దృష్టికి ఎన్ని సార్లు తీసుకొచ్చిన స్పందన లేదని ఆరోపించారు. రాయదుర్గం పట్టణంలో పేరుకు పెద్ద ఆస్పత్రి ఉన్నా వైద్య సేవల కోసం పొరుగునున్న బళ్లారికి వెళ్లాల్సి రావడం ఎంతో అవమానంగా ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. గత టిడిపి ప్రభుత్వంలొనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద మనసుతో 2018లో ఈ ప్రాంతంపై ఉన్న ప్రత్యేక అభిమానంతో 30 పడకల ఆస్పత్రిని ఒకేసారి వంద పడకలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేశారన్నారు. అప్పటి వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసులు సహకారంతో కొత్త భవనాలు, మౌలిక వసతుల కల్పన జరిగినా వైద్యుల పోస్టుల భర్తీలో నేటికి జాప్యం కొనసాగుతోందన్నారు. 22 మంది వైద్యుల పోస్టులు మంజూరైన.14 పోస్టులు నేటికి భర్తీ చేయలేదన్నారు. 8 మందిలో ఇద్దరు అనధికార సెలవుపై



వెళ్ళాగా, ఒకరు సస్పెండ్ అయ్యారని, మరొకరు దీర్ఘకాల సెలవులో ఉన్నారన్నారు. కేవలం నలుగురు మాత్రమే ప్రస్తుతం రాత్రి విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఆస్పత్రి భవనాల నిర్మాణ పనులు 95శాతం పూర్తి అయ్యాయని, పెయింటింగ్, ఫర్నిచర్ ఏర్పాటు చేస్తే త్వరగా ప్రారంభిచవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఆరోగ్య రంగం మరింత విస్తరిస్తోందని ప్రజలు ఎన్నోఆశలు పెట్టుకొన్నారన్నారు. కారణాలు ఏవైనా క్షేత్రస్థాయిలో ఈ రంగం మెరుగు పర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు. వైద్య పోస్టుల భర్తీ కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి, సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతులు సమర్పించినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. వెనుకపడ్డ ప్రాంతాలపై ఇప్పటికైనా శ్రద్ధ చూపాలని సభ మూలంగా ఆశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు.ప్రజాప్రతినిధులు ఇచ్చిన వినతులపై స్పందిస్తే సంతోషపడతామన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి...

# అభివృద్ధి కోసం కృషి చేస్తుంది

**మీసేవ ఆపరేటర్లలో సంతోషం**

**నంద్యాల మార్చి19సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం కృషి చేస్తుంది అని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు.



మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో మంత్రివర్యులు నారా లోకేశ్ మీసేవ వ్యవస్థ ద్వారా ప్రజలకు సర్వీసులు అందజేసే విధంగా మీసేవ సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించిన సందర్భంగా, నంద్యాల మీసేవ ఆపరేటర్లు ఆనందం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , మంత్రివర్యులు నారా లోకేశ్ , మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ముందుగా మీసేవ ఆపరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో మీసేవ ఆపరేటర్లకు ఉన్న సర్వీస్ లను తొలగించడం మీసేవ ఆపరేటర్లు నిరుద్యోగులుగా మిగిలిపోవడంతో .. నారా లోకేష్ గారికి యువగళం పాదయాత్రలో నంద్యాలలో మీసేవ ఆపరేటర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దానికి అప్పుడు నారా లోకేష్ గారు అధికారం చేపట్టిన వెంటనే సమస్యను పరిష్కరిస్తానని అప్పుడు హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే మీసేవ ఆపరేటర్లు సేవలను పునరుద్ధిస్తున్నట్లు నారా లోకేష్ గారు తెలియజేయడం జరిగిందన్నారు . అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఫిరోజ్ ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు ఎం.రామసుబ్బయ్య , జేవీఎస్ కృష్ణమోహన్ , మీసేవ భాష , చంద్రశేఖర్ , మనోహర్ , షబ్బీర్ , మీసేవ విజయ్ , జగన్మోహన్ రెడ్డి , మహమ్మద్ షఫీ , మహబూబ్ బాషా , మునాఫ్ , సుధాకర్ , భరత్ , 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , గోస్పాడు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్య.. ఉజ్వల భవిత : జయన్న

**వివిధ రకాల డిప్లొమా కోర్సుల తో ఉద్యోగ ఉపాధి అవకాశాలు**

**గుంతకల్లు మార్చి 19 సూర్య న్యూస్ :** ఉన్నత చదువులతో పాటు మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను





పెంపొందించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న ఒక ప్రకటనలో తెలిపారు.పేద మధ్యతరగతి విద్యార్థులు సాంకేతిక విద్య వైపు అడుగులు వేస్తే భవిష్యత్తు బంగారు బాట అవుతుంది.సాంకేతిక విద్య ను పూర్తి చేసిన తర్వాత దానిని పునాది గా చేసుకుని విద్య ఉపాధి అవకాశాలు అందుకోవచ్చు.

**కోర్సులు ఇలా:-** గుంతకల్లు, గుత్తి, అనంతపురం, హిందూపురం, ఆదోని తదితర మా బ్రాంచి లలో దాదాపు 15 రకాల డిప్లొమా కోర్సులు కు గత 18 సంవత్సరాలు గా శిక్షణ ను అందిస్తూ మా వంతు సాయంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. (అమ్మ నాన్న ఇద్దరు లేని విద్యార్థులకు గుంతకల్లు లో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ను అందిస్తున్నాము) శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులు కు చాలా మంది కి వివిధ ప్రైవేట్ రంగాలలో మా సంస్థ ద్వారా అవకాశాలు కల్పించడం జరిగింది.

**సద్వినియోగం చేసుకోవాలని: సంస్థ డైరెక్టర్ జయన్న**

ఈ వేసవి కాలం సెలవుల్లో కూడా పాఠశాల మరియు డిప్లొమా,ఇంటర్, డిగ్రీ, ఫిజి విద్యార్థులకు మరియు నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణ అందిస్తూ, మోటివేషన్ తరగతులు నిర్వహిస్తూనే నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి విద్యార్థులకు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి తగిన శిక్షణ ను అందిస్తూ ముందుకు వెళుతున్నాం.సాంకేతికత పై ఆసక్తి ని పెంచుకోవాలని సంస్థ డైరెక్టర్ టి.జయన్న తెలిపారు.

### మీసేవ ఆపరేటర్లకు తీపి కబురు చెప్పిన


# నారా లోకేష్ కు ధన్యవాదాలు

**- హొలగుంద మీసేవ ఆపరేటర్ల సంఘం**

**హొళగుంద మార్చి 19 సూర్య న్యూస్:** ఏపీ రాష్ట్రంలోని మీసేవ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ 74 2012 వారి ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మీసేవ ఆపరేటర్లందరికి చల్లని వార్త వినిపించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు మండల మీసేవ ఆపరేటర్ల సంఘం నాయకులు బకాడి వీరేష్, ఎర్రి స్వామి, కన్నారావు, నాగేంద్ర, తదితరులు రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మీసేవ సర్వీసులను మొత్తం నీరుగారిస్తూ వాటి సర్వీసులను సచివాలయానికి బదిలీ చేసి మీ సేవ నిర్వాహకుల నోటికాడి కూడును లాక్కున్నారని, నారా లోకేష్ యువగళం పాదయాత్రలో అడుగడుగునా మీసేవ నిర్వాహకులు తమ దృష్టికి వారి సమస్యలను తీసుకువచ్చారని అందుకే ప్రస్తుతం వారి సమస్యలను అసెంబ్లీలో చర్చించి మీసేవ నిర్వాహకులకు ఐటీ డిపార్ట్మెంట్లో మెర్జ్ చేస్తూ వారికి తిరిగి ఆయా మండలాల వారిగా వారి సేవలను యధావిధిగా కొనసాగించేందుకు త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేస్తామని చెప్పటం మీసేవ నిర్వాహకులకు హర్షించదగ్గ విషయమని వారు ఆనందం వ్యక్తం చేశారు. అదే కాకుండా తమ సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్న ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కు, మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కూటమి ప్రభుత్వానికి వారు రుణపడి ఉంటామని మండల మీసేవ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు మీసేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో

# మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి సన్మానం



**యాడికి మార్చి 19 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసినందుకు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డిని స్వామి వారి చిత్రపటం ఇచ్చి శాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ మెంబర్లు ఈ కార్యక్రమంలో వేలూరు రంగయ్య,రుద్రమ నాయుడు, సుబ్రహ్మణ్యం,బంగారు బాలరాజు, రాజశేఖర్, ఆదినారాయణ, తంద్రా విక్రమ్, గండికోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మఠం లో పూర్వ పీఠాధిపతులు...

# సుయతీంద్ర తీర్థుల మధ్యారాధన వేడుకలు







**మంత్రాలయం మార్చి 19 సూర్య న్యూస్** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పూర్వ పీఠాధిపతులు శ్రీ సుయతీంద్ర తీర్థుల మధ్యారాధన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ మఠం ప్రస్తుత పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో పూర్వ పీఠాధిపతులు శ్రీ సుయతీంద్ర తీర్థుల బృందావణానికి తుంగభద్ర నది జలాల తో అభిషేకం నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో బృందావణాన్ని సుందరంగా అలంకరించి శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల మంగళారతి నిర్వహించారు. తదనంతరం శ్రీ మఠం ప్రాకారంలో బంగారు రథోత్సవం పై శ్రీ సుభుదేంద్ర తీర్థుల చిత్ర పటానికి అధిష్టించి ప్రాకారంలో శ్రీ మఠం పండితులు వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆశేషా భక్త జనుల మధ్య ఊరేగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ దేవత దేవరలకు హాజరైన ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు (రూరల్) మార్చి 19 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లోని ఆస్పరి మండలం తురువగల్లు గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటుచేసిన సుంకులమ్మవ్వ, పెద్దమ్మవ్వ,



గ్రామదేవతల దేవర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే విరుపాక్షి, మరియు వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఉదయాన్నే తురువగల్లు గ్రామానికి చేరుకొని సుంకులమ్మవ్వ, పెద్దమ్మవ్వ లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి గ్రామ పెద్దలు బాణాచార్య పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామదేవతలకు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ జెడ్పిటిసి ఎంపీపీ వైస్ ఎంపీపీ కో కన్వీనర్ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అనుబంధ సభ్యులు వైకాపా సీనియర్ నాయకులు మార్లమడికి కృష్ణమోహన్, బి.వి.ఆర్ అభిమానులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామనవమి ఉత్సవాలకు...

# మహారాష్ట్ర మంత్రికి ఆహ్వానం


**గోరంట్ల మార్చి 19 సూర్య న్యూస్ :** మండల పరిధిలో గల కరావుల పల్లి తండా నందు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏప్రిల్ 6 వ తేదిన జరగబోవు శ్రీరామనవమి



ఉత్సవాలకు మహారాష్ట్ర మంత్రివర్యులు సంజరాథోడ్ ని ముఖ్య అతిథిగా సునీత శంకర్ లాల్ నాయక్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత శంకర్ లాల్ నాయక్ మాట్లాడుతూ శ్రీరామనవమి జరగబోవు ఉత్సవాలకి ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర మంత్రివర్యులు సంజరాథోడ్ విచ్చేయనున్నారని తెలిపారు. అలాగే ఈ ఉత్సవాలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున హాజరై ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సునీత శంకర్ లాల్ నాయక్, ఇన్కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ మహారాష్ట్ర పీరియ నాయక్, డాక్టర్ శ్రీరాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు..!

**పామిడి మార్చి 19 సూర్య న్యూస్** పట్టణంలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వారు ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని మండల ప్రజలు




ఆరోపిస్తున్నారు ఈ మధ్యకా లంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వార్లు కేవలం వారి సంపాదన కోసమే ఆకులాడుతూ అధిక ధరలు ఏకంగా రుచులు రావడానికి అనేక రకాలు పౌడర్లు వేసి ఎవరైనా క్రిస్టియన్ సాల్ట్ వాడు తున్నారా అని అడిగితే అవును వాడుతాము ఎవరికైనా చెప్పుకోండి అంతా మా ఇష్టం ఎవరికీ ఇచ్చే మామూలు వారికిస్తున్నామని ఇదే చిన్న చెప్పడం గమనార్హం వారు అవినీతి సామ్రాజ్యానికి అడ్డుకట్ట వేసే నాధుడే లేకుండా పోయారు ఇన్స్పెక్టర్ కానీ సంబంధిత అధికారులు గానీ తీసుకోకుండా ఉండటం పై పలు అనుమానాలకు తావిస్తోంది వారు వంటలో తయారు చేసే ఆయిల్ మాత్రం మార్చకుండా వంటల్లో వాడుకోవడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అనారోగ్యాల బారులు పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని పట్టణ ప్రజలను కోరుతున్నారు.

### రోడ్డు భద్రత చర్యలు భాగంగా పోలీస్ శాఖ

# ముందస్తు చర్యలు

**గార్లదిన్నె మార్చి 18 సూర్య న్యూస్** రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా అనంతపురం రూరల్ సీ.ఐ.శ్రీనివాసులు అధ్యక్షతన ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులు మరియు సింగనమల సిఐ



కౌలుట్లయ్య గార్లదిన్నె ఎస్ఐ గౌస్ మహమ్మద్ భాష ఆధ్వర్యంలో గార్లదిన్నె మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై డ్రోన్ల సహాయంతో సర్వే నిర్వహించారు. అందులో భాగంగా మండల వ్యాప్తంగా అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై చర్చించడం జరిగింది. అదేవిధంగా ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలలో భాగంగా స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు, రోడ్డు డివైడర్లు, రేడియం స్టిక్కర్లు,బ్లింకింగ్ స్టడ్స్, నాలుగు రోడ్ల కూడలి ప్రాంతాలలో విద్యుత్ దీపాలు, ఏర్పాటుపై చర్చించి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన మరిన్ని జాగ్రత్తగా గురించి చర్చించి కట్టుదిడ్డమైన చర్యలు తీసుకొని ముందస్తు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు డిఎస్పి శ్రీనివాసులు ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గార్లదిన్నె మండలంలోని తలగాసిపల్లి క్రాస్ మరియు కల్లూరు గ్రామంలోని తరిమెల రోడ్డు క్రాస్ వద్ద డ్రోన్ విజువల్స్ సేకరించి, గుర్తించబడిన బ్లాక్ స్పోర్ట్స్ లో భద్రతా చర్యలు మరింత పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా సింగనమల సీఐ కౌలుట్లయ్య మరియు గార్లదిన్నె మండలం ఎస్సై గౌస్ మహమ్మద్ భాష ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సులు కూడా నిర్వహించి ఆటో డ్రైవర్లకు తగిన సూచనలు అందించడంతో పాటు ఎక్కువ మంది ప్రయాణికులతో ఆటోలలో మరియు ఇతర వాహనాలలో ప్రయాణించకూడదని ప్రమాదాల నివారణకు వారి వంతు కృషి కూడా అందించాలని, ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని మరింత పటిష్టమైన చర్యలు చేపట్టేందుకు సన్నద్ధం అవుతున్నామని ఆటోలే కాకుండా పలు రకాల వాహనాలలో ప్రయాణికులతో ప్రయాణించేటప్పుడు పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు తోపాటు సింగనమల సీఐ కౌలుట్లయ్య, అనంతపురం రూరల్ సీ.ఐ.ఎన్ నాగేంద్ర,డి.సి.ఆర్.బి.సిఐ నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ మరియు ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులు పాల్గొనడం జరిగింది.

### గవర్నమెంట్ హాస్పిటల్ జి జి హెచ్ లోని ఒక పోస్టు మార్టం సిబ్బంది,

# ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది తొలగింపు

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 19 సూర్య న్యూస్:** ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, రాజమహేంద్రవరం నందు పోస్టు మార్టం అసిస్టెంట్ గా పొరుగు సేవల విభాగంలో పనిచేయుచున్న




పి. భవాని ప్రసాద్, పోస్టు మార్టం నిమిత్తం డబ్బులు డిమాండ్ చేస్తున్న విషయం నిర్ధారణ కావడం తో విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. సేవాభావంతో విధులను సక్రమంగా నిర్వహించాలని, ఇటువంటి ఘటనలు విషయంలో ఉపేక్షించే ప్రసక్తి ఉండదని కలక్టర్ తెలియ చేశారు.ఈ విషయమై సమగ్ర దర్యాప్తు చెయ్యగా, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయ్ పి. భవానీ ప్రసాద్ అనువారు పై ఆరోపణలు విచారణ జరపగా, రూ. 5,000/- తీ సుకోనియున్నట్లు గా అంగీకరించియున్నారు.మొత్తం సెక్యూరిటీ సిబ్బంది అయిన బాజ్జి, రామ్ కుమార్, రామకృష్ణ అనువారికి కూడా డబ్బులు ఇచ్చియున్నట్లు తెలిపియున్నారు. కావున సదరు పీ ఎం అసిస్టెంట్ గా పనిచేయుచున్న ఔట్ సోర్సింగ్ ఎంప్లాయ్ మరియు సెక్యూరిటీ సిబ్బంది వారిని మోపిన ఆరోపణలు నిర్ధారణ అయినందున పి భవాని ప్రసాద్ మరియు సెక్యూరిటీ సిబ్బంది అయిన బాజ్జి, రామ్ కుమార్, రామకృష్ణ అనువారిని GGH, రాజమహేంద్రవరం నుంచి తొలగించడం జరిగిందని డి ఆర్వో టి. సీతారామమూర్తి తెలిపారు.

### యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా...

# చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులదే...

**పెదపూడి మార్చి 19సూర్య న్యూస్:** మండలం లో దోమడ గ్రామంలో ఎక్సైజ్ శాఖ రెవెన్యూ శాఖ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో యువత మేలుకో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ సీతాపతి రావు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆలీ, పంచాయతీ విస్తరణాధికారి మెడపాటి సత్యనారాయణ రెడ్డి పెదపూడి ఎస్సై రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో యువత మత్తు పదార్థాలు వినియోగించడం ద్వారా కలిగే దుష్ఫలితాలను ప్రజలకు వివరించి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ సీతాపతి రావు మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు దని చెప్పారు స్కూల్ స్థాయి విద్యార్థులు కూడా గంజా వాడకం ఈ మండలంలో ఆరు గ్రామాలలో సేవించడం చాలా ఆందోళనకు గురి చేస్తుందని దీన్ని అందరూ కలిసి అరికట్టాలని ఆయన అన్నారు. అనంతరం పంచాయతీల విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోనూ తండ్రి పిల్లలకు రోల్ మోడల్ అని తండ్రి చేసే పనుల్ని పిల్లలు కూడా అనుసరిస్తారని పిల్లల పట్ల





ప్రతి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని వారు వాడుతున్న సెల్ఫోన్లు వారు బయటకు వెళ్లి వస్తున్న టైమింగ్స్ ప్రతిరోజు పరిశీలించుకోవాలని టీవీ సీరియల్ మత్తు నుండి బయటికి వచ్చి పిల్లలను చక్కని బాటలో నడిచే బాధ్యత తల్లి స్వీకరించాలని ఆయన అన్నారు పాఠశాలలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ప్రవర్తనలో మార్పును గమనిస్తూ తగిన సూచనలు ఇవ్వాలని వారు అన్నారు ఆలీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు వైన్ షాపులకు వచ్చి మద్యం అడిగిన వారికి షాపు వారు విక్రయించరాదని ఆ విధంగా విక్రయించినట్లు తెలిసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ రాజు,సుబ్రహ్మణ్యం,శివరాజు,కొప్పోజు సూర్య సత్తిబాబు, కాకర గోవిందు, మద్దిపూడి దొర అబ్బాయి, పొన్నం వెంకటేశ్వరవు, విఆర్వో,పోలీసు వారు దోమాడ విలేజ్ పోలీస్ అమలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సూర్య


గురువారం 20 మార్చి, 2025

## ఈతకు వెళ్లి తల్లిదండ్రులకు
# కడుపు కోత మిగిల్చిన బాలుడు









**చిప్పగిరి మార్చి 19 సూర్య న్యూస్** మండల కేంద్రమైన చిప్పగిరిలోని గ్రామ సచివాలయం వెనక ఉన్న పెద్ద బావిలో ఈతకు వెళ్లిన యువకుడు సుభాష్ (14) మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు మరియు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఈతకు వెళ్లిన బాలుడు బావి లో మునిగి పోయాడు. సాయంత్రానికి ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు బంధువులు ఆందోళన చెందుతూ, బావి దగ్గరికి వెళ్లి పరిశీలించగా బావి దగ్గర బాలుడు వేసుకున్న దుస్తులు ఉండడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు. చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, గుంతకల్ పట్టణానికి చెందిన ఫైర్ సిబ్బంది బుధవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టగా మధ్యాహ్నం 12:45 కు బాలుడి మృతదేహాన్ని వెలికి తీశారు. బాలుడు మృతి చెందడంతో బాలుని తల్లి దండ్రులు, బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. చిప్పగిరి గ్రామానికి చెందిన రోషప్ప గారి నాగవేణి, సత్యన్న దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ప్రథమ కుమారుడు సుభాష్ ఈతకు వెళ్లి మృతితో తల్లిదండ్రులకు కుటుంబీకులకు విషాదం మిగిలింది. సంఘటన స్థలాన్ని తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, సిఐ రవి శంకర్ రెడ్డి, ఎస్సైసతీష్ కుమార్ పరిశీలించారు. గుంతకల్ కు చెందిన ఫైర్ ఇంజన్ బృందం చొరవతో తొందరగా శవాన్ని బయటికి తీయడం జరిగింది. అనంతరం మృతదేహాన్ని గుంతకల్ ప్రభుత్వం ఆసుపత్రి కి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని వెలికి తీయడానికి సహకరించిన ఫైర్ సిబ్బంది వెంకట్ రాముడు, ప్రతాప్ నాయక్, లోకేశ్వర్ రెడ్డి, రమేష్, పెద్దిరెడ్డి, సుకూర్, రాంప్రసాద్ లను ఎస్ఐ సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## రఘుదేవపురం గ్రామానికి చెందిన
# వార్డ్ మెంబెర్స్ మహిళలు

**వైసీపీ పార్టీ నుంచి జనసేన పార్టీ చేరుక**





**తూర్పుగోదావరి/ సీతానగరం మార్చి 19 సూర్య న్యూస్:** రఘుదేవపురం గ్రామానికి చెందిన వైసీపీ వార్డ్ మెంబెర్ మహిళ నాయకురాలు పిసిని భవాని జనసేన పార్టీ తీర్థంపుచ్చుకు న్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి ఈరోజు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ నేతృత్వంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. వీరికి కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జనసేన పార్టీలో చేరిన వారిలో వైఎస్ఆర్సిపి వార్డ్ మెంబెర్ మహిళ నాయకురాలు పిసిని భవాని , పిసిని చంద్రకళ , పిసిని శ్రీలక్ష్మి , వెండిమల పార్వతి , సందక వరలక్ష్మి, కొమర లక్ష్మి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11 కేజీల గంజాయి స్వాధీనం

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి19సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ఆశయాలు అనుగుణముగా మన రాష్ట్ర డిజిపి హరీశ్ కుమార్ గుప్తా ఉత్తర్వుల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశానుసారం కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ పర్యవేక్షణలో నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి ఆద్వర్యంలో వ తేదీన సాయంత్రం నిడదవోలు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిడదవోలు పట్టణ శివారు వైయస్సార్ కాలనీలోని చివరి రోడ్డు లో గల మానే గాంధీ వరి పొలం పంపు షెడ్డు వద్ద గంజాయిని అక్రమముగా కలిగి ఉన్నారనే సమాచారం మేరకు నిడదవోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 6 మంది యువకులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి సుమారు 11. కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. సదరు విషయమై నిడదవోలు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైనది. సదరు కేసును నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వి జి తిలక్ ముద్దాయిలను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ముఖ్యంగా యువత గంజాయి మద్యపానం మత్తుపదార్థాల సేవించడానికి అలవాటు పడుతున్నందున సదరు విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాల యొక్క సమాచారం తెలిస్తే, వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్కు గాని, డయల్ 112 కు గాని సమాచారం అందించి, జిల్లా పోలీసు వారికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సుమారు 11 కేజీల గంజాయిని పట్టుకోవటము జరిగినది. దాని విలువ రూ. 55,225/- ఈ దాడులలో నిడదవోలు పట్టణ ఎస్సై జి ఎస్ ఆర్ కె పరమహంస మరియు సిబ్బంది పాల్గొన్నారు. వీరందరినీ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గంజాయి అమ్మకం దారులు, రవాణా దారులు మరియు వినియోగదారుల డేటా ఇప్పటికే సిద్ధం చేసామని, వారిపైన ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని, ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా నిషేధిత మత్తు పదార్థాలను కలిగి ఉన్న, రవాణా చేసిన, అమ్మిన, వాటిని తయారుచేసిన మరియు తయారు చేయడానికి కావలసినటువంటి ముడి పదార్థాలను కలిగివున్నా అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.







# భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలి

**ఆలయ ఈవో శ్రీనివాసరావు**

**శ్రీశైలం(దేవస్థానం), మార్చి 19 సూర్య న్యూస్** శ్రీశైల మహా క్షేత్రంలో మార్చి 27 నుంచి 31 వరకు ఉగాది మహోత్సవాలకు వచ్చు భక్తులందరికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలని ఆలయము ఈవో ఎం శ్రీనివాసరావు తెలిపారు. ముందుగా ఉగాది ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో క్యూలైన్లు, పాతాళగంగా పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్ర నుండి భక్తులు క్షేత్రానికి చేరుకోవడం జరుగుతుందని,అన్ని విభాగాల వారు సమన్వయంతో విధులను నిర్వర్తించాలన్నారు, క్యూ లైన్ లో నిరంతరము అల్పాహారాలను, బిస్కెట్లను అందజేస్తూ ఉండాలన్నారు. రద్దీ సమయంలో తొక్కిసలాట జరగకుండా ఉండేందుకు తగిన స్థాయిలో సెక్యూరిటీ సిబ్బందిని, శివసేవకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్యూ కాంప్లెక్స్ లో సౌచాలయాలలో శుభ్రతను పాటించాలని అలాగే ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా కన్నడ భాషలలో ఎప్పటికప్పుడు భక్తులకు సూచనలు తెలియజేయాలన్నారు. అలాగే భక్తులు దుస్తువులు మార్చుకునేందుకు గదలను అవసరమైన మరమ్మతను చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధా కనపర్చాలని, ఎప్పటికప్పుడు చెత్త చెదారులను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, ఏఈఓ బి. మల్లికార్జున రెడ్డి, బి. స్వాములు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీవీ. సుబ్బారెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.








# ఆటో డ్రైవర్ల హామీలను నెరవేర్చాలి

**ఏటా రూ.12 వేల చొప్పున భృతి ఇవ్వాలి**

**కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**ఆటో కార్మికుల భరోసాగా... తెలంగాణ జన సమితి పార్టీ**

**మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి**



**పినపాక మార్చి 19సూర్య న్యూస్** మండలంలో ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లోని ఆటో అడ్డాను పినపాక మండలం తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి బుధవారం నాడు సందర్శించి ఆయన ఆటో కార్మికులతో కాసేపు మాట్లాడటం జరిగింది వారు కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో అన్ని విధాలుగా నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు, ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, ఎన్నికల ముందర ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆటో డ్రైవర్లు క్రియేటర్ 12000 బృతి ఇవ్వాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతి జిల్లా కేంద్రంలో ఆటోనగర్ నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆటో డ్రైవర్లను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో రాము కన్నయ్య సురేందర్ శంకర్ ప్రసాదు సతీష్ శ్రీను, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిసి మండల కేంద్రం లో నీళ్ల సమస్యలు
# పరిష్కరించాలనీ సిపిఐ ధర్నా

**ఓబులదేవర చెరువు :** వేసవి ప్రారంభంలో ఒడిసి మండల కేంద్రం తో పాటు గ్రామాల్లో తీవ్రంగా నీటిసమస్య ఉందని నీటి సమస్య అధికారుల దృష్టికి వచ్చిన నిర్లక్ష్యంగా వ్యాహరిస్తున్నారని బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు ఒడిసి మండలకేంద్రంలోనీ మరువ వీధికి చెందిన కాలనీ వాసులతో కలసి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ 20 రోజులుగా మరువ వీధిలో నీళు లేక ఇబ్బందులు పడుతుంటే ఏఒక్కరు కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ఈ క్కడ 50 ఇండ్లకు ఒక్క వీధి కుళాయి మాత్రమే ఉందని ఆ కుళాయి లో నీళ్లు కూడా తక్కువ వస్తున్నాయి అని ఎన్ని సార్లు చెప్పిన వినే నా తుడే లేదని ఇంటియింటికి కుళాయి అని ఇంత వరుకు వేయలేదని, ఎప్పటికైనా కుళాయిలు ఇంటింటికి ఏర్పాటు చేయాలనీ ఒడిసి లో నీటి సమస్యరకుండా చర్యలు తీసుకోవాలని లేకపోతె ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు నీటి సమస్య తలేత్త కుండా చూడాలని ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి చలపతి, సిపిఐ నాయకులు, రత్నబాయ్, దేవేంద్ర, నారాయణ, జయమ్మ, పద్మావతి, మరువ కాలనీ వారు పాల్గొన్నారు

## మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో
# మంచినీటి సమస్య పరిష్కరించాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అంజిబాబు**


**మంత్రాలయం మార్చి 19 సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని పెద్దకడబూరు సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ




కార్యదర్శి తిక్కన్న డిమాండ్ చేశారు. మంత్రాలయం మండలంలోని మాధవరం చెట్నిపల్లి మంత్రాలయం గ్రామాలలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్కనే తుంగభద్ర నది ప్రవహిస్తున్నప్పటికీ మాధవరం గ్రామంలో ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. మండలంలోని కల్లుదేవకుంట్ల గ్రామంలో మంచినీటి సమస్య కోసం మహిళలు రోడ్డు ఎక్కిన పరిస్థితి ఉందని తెలిపారు అలాగే మాధవరం గ్రామంలో దళిత కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు సిమెంటు రోడ్లు వేసినప్పటికీ కాలువలు మురుగునీరు అలాగే నిలబడి వ్యాధులు ప్రబలడానికి కారణం అవుతున్నాయని తెలిపారు. అలాగే మాధవరం లో ఇండ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉందని రెండు సెంట్లు స్థలం ఇస్తానని ప్రభుత్వం ప్రకటించిందని ఇంటి స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు కరెంటు చార్జీలు పెరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని కోరారు. అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో ఇస్తామన్న డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని మంచినీటి సమస్య పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం 24వ తేదీన మండల కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి జయరాజు, మండల నాయకులు మారెప్ప, సురేష్, ఇజ్రాయిల్, శ్రీనివాసులు, ప్రాణేష్, లక్ష్మన్న, ఆంధ్ర, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో ప్రమాదాలు తలెత్తకుండా...
# భద్రతా ప్రమాణాలు పాటించండి

**మాక్ డ్రిల్ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులందరూ పాల్గొనండి:జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**






**నంద్యాల మార్చి 19 సూర్య న్యూస్** పరిశ్రమల్లో ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ అధికారి జి.బాలరాజు, ఎస్డిఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధాకర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. అదే విధంగా పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించే సమయంలో సంబంధిత అధికారులను అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు. పరిశ్రమల్లో ఏవైనా చిన్న లోపాల వల్ల ఆన్ సైట్ లో ఏర్పడిన ప్రమాదాన్ని అక్కడే నివారించి ఆఫ్ సైట్ లోకి ప్రమాదం వ్యాపించకుండా తప్పనిసరి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కూడా ఏవైనా అనుకొని ప్రమాదాలు జరిగినప్పుడు వాటి నుండి ఏ విధంగా బయట పడే అంశాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అగ్నిమాపక శాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎలాంటి పరిశ్రమలు ఉన్నాయి, ఏ విధమైన రసాయనాలు తయారు చేస్తారనే అంశాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని జెసి సూచించారు. పరిశ్రమల్లో కాలం చెల్లిన అగ్నిమాపక పరికరాలను వినియోగించకుండా ఎప్పటికపుడు వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. అకస్మాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు ఆటో అలారం, వర్క్ పర్మిట్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు బాధితులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేమని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఏకైక మార్గమని జాయింట్ కలెక్టర్ సూచించారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రమాదల నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలని మార్చి 4వ తేదీన నేషనల్ సేఫ్టీ డే లో భాగంగా మార్చి 10వ తేది వరకు నేషనల్ సెక్యూరిటీ వీక్ వారోత్సవాలు నిర్వహించి జిల్లాలో ఉన్న పరిశ్రమల చుట్టూ ఉన్న పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భద్రతా ప్రమాణాలపై వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ప్రమాద నివారణలో భాగంగా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం భోపాల్ గ్యాస్ ప్రమాదం ఏ విధంగా జరిగింది, పరిశ్రమల యాజమాన్యాలు పాటించని నియమ నిబంధనలు ఏంటి ? అధికారులు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యల ఉన్న వీడియో ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న భారీ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పాటిస్తున్న భద్రతా ప్రమాణాలను పరిశ్రమల యాజమాన్యాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.